THE LARGEST CIRCULATED TELUGU DAILY FROM THE CAPITAL

# గోలకొండ పత్రిక

Estd 1936 102065 సంపాదకుడు ఎస్. నరోత్తమరెడ్డి, ఎం. ఏ. Regd No. H 92

గోలకొండ పత్రిక చందా రేట్లు

| | |
|---|---|
| సంవత్సరానికి | రు 27-00 |
| అర్ధ సంవత్సరానికి | 14-00 |
| మూడు నెలలకి | 7-00 |
| నిడివాటి | 1 పైసలు |
| ఆదివారం సంచిక | 10 పైసలు |

మూడు నెలలకు అడ్వాన్సుగా కట్టాలి.

సంపుటం: 19 సంచిక: 85 ** హైదరాబాదు, ఆదివారం 3-4-1966 ** 6 పేజీలు 10 పైసలు

## చెన్ యీ, సుబాంద్రియో ఒప్పందం కథ

జకార్తా, ఏప్రిల్ 2: సైనికాధిపత్యం కిందనడుస్తున్న ఇండోనీషియా వార్తాపత్రిక "అంపెరా" కాలిటన్ ఒప్పందం పేరిట చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీతో మాజీ ఇండోనీషియా విదేశాంగమంత్రి డా॥ సుబాంద్రియో కుదుర్చుకున్న ఆరకపు ఒప్పందాన్ని గురించి దాని ఫలితంగా సమితి నుండి ఇండోనీషియా వైదొలగవలసిరావడాన్ని గురించినేడు వ్యాఖ్యానించింది. ఆఫ్రో ఏషియా రాజ్యాలు కూడా ఇండోనీషియావలె వైదొలిగి సమితిని విచ్ఛిన్నం చేయాలని సుబాంద్రియో ఆశించాడుగాని అది నెరవేరలేదని ఆపత్రిక వ్రాసింది. దీనితో ఇండోనీషియా పరాజితి అయిపోయిందని తెలుపబడుతున్నది.



షాద్‌నగర్‌లో మార్చి 27 వ రాష్ట్రావారమంత్రి శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి పాల తరిమెల శీతలీకరణ కేంద్రానికి ప్రారంభోత్సవం జరిపారు. అక్కడాయన పాల ఉత్పత్తిదారుల కమ్యూనిటీ హాలుకు కూడా ప్రారంభోత్సవం చేశారు.

# ఆర్థికఇబ్బందులుతీర్చడానికిబ్రిటన్‌సత్వరసహాయచర్యలు

## శ్రీమతి ఇందిరతో విల్సన్ చర్చల అనంతరం ప్రకటన

### వాషింగ్టన్‌లోగాని- లండన్‌లోగాని కాశ్మీర్ వ్యవహారం చర్చించలేదని భారతప్రధాని వివరణ

లండన్, ఏప్రిల్ 2

మునుపటికన్న అధిక సంఖ్యాబలంతో ఎన్నికలలో గెలుపొందిన బ్రిటిష్ లేబర్ పార్టీ ప్రభుత్వం భారతదేశార్థిక ఇబ్బందుల్ని పరిష్కరించుకొనేందుకు సహాయపడడానికి తక్షణ చర్యలపై అత్యవసర సమాలోచన కావిస్తుందని లండనులో నేడు అధికార ప్రకటన వెల్వడింది. బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్‌తో భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి లండను విమానాశ్రయంలోనే గంటపైగా సమాలోచనలుజరిపి మాస్కోకు బైలుదేరి వెళ్ళిన సందర్భంగా ఈఅధికార ప్రకటన జరిగింది.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌తో చర్చలు జరిపి న్యూయార్కులో మూడు దినాలుగడిపి స్వదేశానికి వెళ్లుతూ నేడిక్కడ ఆగిన భారత ప్రధాని శ్రీమతి ఇందిర మాస్కోకు వెళ్ళే ముందు పులేఖరుల గోష్ఠిలో పాల్గొన్నారు. తాను భారతదేశానికి ఆర్థిక సైనిక సహాయాల్ని గురించి విల్సన్‌తో సంప్రదించలేదని అమెరికాలో శ్రీమతి ఇందిర ప్రధాని హోదాలో విల్సన్‌తో సంప్రదించడం ఇదే ప్రథమము. విల్సన్ బ్రిటిష్ ఎన్నికలలో గెలిచిన తరువాత ఆయనతో మాట్లాడాలని ఆశపడి తొలిశాసన్ వెళ్లు ప్రధాని కూడా శ్రీమతి ఇందిర.

అమెరికా అధ్యక్షుడు జాన్సన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలు చర్చించవలసిన సమస్యలను సౌజన్యంగా చర్చించి నిర్ణయాలు తీసుకొనుటకు భారత ప్రతినిధి వర్గము ఒకటి త్వరలో అమెరికా రానున్నదని అధికార వర్గాల వారంటున్నారు.

ఈ ప్రతినిధివర్గం ప్రపంచ బ్యాంకు అధికారులతో ప్రధానముగా చర్చలు జరుపుతుంది.

విదేశీ పెట్టుబడులు భారాళముగా భారతదేశానికి ప్రవహించటానికి వీలుగా ఆర్థిక కంట్రోళ్లను సడలించాలని ప్రపంచ బ్యాంకు భారత ప్రభుత్వానికి సూచించింది.

ఈ సూచనలకు భారత ప్రభుత్వం అంగీకరిస్తే మామూలుగా ఇచ్చే అప్పుగాక, 150 కోట్ల డాలర్ల మేరకు తైనేజ్ అప్పు ఇవ్వించే ఏర్పాటు చేయగలమని ప్రపంచ బ్యాంకు హామీ ఇచ్చినదని, ఈ అప్పు విదేశీ వ్యాపారములో వచ్చే నష్టాన్ని పూడ్చుకొనుటకు భారతదేశానికి ఉపయోగపడతాయని అధికార వర్గాల వారంటున్నారు

ఆర్థిక సంస్కరణలను గూర్చి ఉభయ ప్రభుత్వాలమధ్య సంభాషణలు జరుపుటకుబదులు భారత ప్రతినిధివర్గములో ప్రపంచ బ్యాంకు అధికారులు చర్చలు జరుపుట ఉచితమనిఅధ్యక్షులు జాన్సన్ సూచించారు.

ప్రపంచ బ్యాంకు భారతదేశానికి సూచించిన ఆర్థిక సంస్కరణలను అమెరికా ప్రభుత్వంఆమోదించింది. భారత-పాకిస్తాన్ సంఘర్షణ ఫలితంగా ఆగిపోయిన అమెరికా ఆర్థిక సహాయాన్ని తిరిగి ప్రారంభించటం అనేది ప్రపంచ బ్యాంకు సూచనలను ఎంతవరకు భారతదేశం అంగీకరించుతుందనే అంశంపై ఆధారపడివుంటుందని భావించబడుతుంది.

## ఆర్థిక కంట్రోళ్ళ సడలింపునకు ప్రపంచ బ్యాంకు సూచన

### అమెరికా ఆర్థిక సహాయ పునః ప్రారంభం భారతదేశ అంగీకారంపై ఆధారపడి ఉందట

వాషింగ్టన్, ఏప్రిల్ 2

[illegible] జాన్సన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలు చర్చించవలసిన సమస్యలను సౌజన్యంగా చర్చించి నిర్ణయాలు తీసుకొనుటకు భారత ప్రతినిధి వర్గము ఒకటి త్వరలో అమెరికా రానున్నదని అధికార వర్గాల వారంటున్నారు.

ఈ ప్రతినిధివర్గం ప్రపంచ బ్యాంకు అధికారులతో ప్రధానముగా చర్చలు జరుపుతుంది.

విదేశీ పెట్టుబడులు భారాళముగా భారతదేశానికి ప్రవహించటానికి వీలుగా ఆర్థిక కంట్రోళ్లను సడలించాలని ప్రపంచ బ్యాంకు భారత ప్రభుత్వానికి సూచించింది

ఈ సూచనలకు భారత ప్రభుత్వం అంగీకరిస్తే మామూలుగా ఇచ్చే అప్పుగాక, 150 కోట్ల డాలర్ల మేరకు తైనేజ్ అప్పు ఇవ్వించే ఏర్పాటు చేయగలమని ప్రపంచ బ్యాంకు హామీ ఇచ్చినదని, ఈ అప్పు విదేశీ వ్యాపారములో వచ్చే నష్టాన్ని పూడ్చుకొనుటకు భారతదేశానికి ఉపయోగపడతాయని అధికార వర్గాల వారంటున్నారు

ఆర్థిక సంస్కరణలను గూర్చి ఉభయ ప్రభుత్వాలమధ్య సంభాషణలు జరుపుటకుబదులు భారత ప్రతినిధివర్గములో ప్రపంచ బ్యాంకు అధికారులు చర్చలు జరుపుట ఉచితమనిఅధ్యక్షులు జాన్సన్ సూచించారు.

ప్రపంచ బ్యాంకు భారతదేశానికి సూచించిన ఆర్థిక సంస్కరణలను అమెరికా ప్రభుత్వంఆమోదించింది. భారత-పాకిస్తాన్ సంఘర్షణ ఫలితంగా ఆగిపోయిన అమెరికా ఆర్థిక సహాయాన్ని తిరిగి ప్రారంభించటం అనేది ప్రపంచ బ్యాంకు సూచనలను ఎంతవరకు భారతదేశం అంగీకరించుతుందనే అంశంపై ఆధారపడివుంటుందని భావించబడుతుంది.

## రు. 32 కోట్లు గుప్తధనం వెల్లడింపు

కలకత్తా, ఏప్రిల్ 2

స్వచ్ఛందంగా గుప్తధనాన్ని వెల్లడించే పథకం కింద నిన్నటివరకు కలకత్తాలోని ఇన్‌కంటాక్స్ శాఖలో 15 వేలకు పైగా ధనవంతులు మొత్తము రూ॥ 32 కోట్లగుప్తధన ఆదాయాన్ని వెల్లడించారని నేడు అధికారశాఖ తెలియవచ్చింది.

1965 ఆగస్టు నుండి మొదలయిన స్వచ్ఛంద గుప్తధనం వెల్లడింపుపథకం నిన్నటితో ముగిసింది.

### మద్రాస్‌లో

మద్రాస్ రాష్ట్రములో మొన్నటి వరకు మొత్తం 172 మంది వెల్లడించిన మొత్తం గుప్తధనం రూ॥ 24 కోట్లు.

## శ్రీ శాస్త్రి జాన్సన్‌కు వ్రాసిన లేఖ

న్యూయార్క్, ఏప్రిల్ 2

తాష్కెంట్‌కు శాంతిపరిషత్తుకు వెళ్ళిన భారతప్రధాని స్వర్గీయ లాల్ బహద్దుర్ శాస్త్రి తానుచనిపోయేముందు అమెరికాఅధ్యక్షుడుజాన్సన్‌కు వ్రాసినఒక లేఖను ఇప్పటికీజాన్సన్ టేబులోనేఉంచుకొని తనను కలువవచ్చిన ప్రముఖుల దరికీచూపించి శ్రీ శాస్త్రి శాంతి కృషిని అభినందిస్తుంటాడు.

ఢిల్లీనుండివచ్చినప్పుడు ఆనాల్ హారిసన్ శ్రీ శాస్త్రినికలిసి విట్నాం విషయంలో జాన్సన్ శాంతినేకోరుతున్నాడని రష్యాదౌత్యవేత్తలకు వివరించాల్సిందిగాకోరాడు. శ్రీ శాస్త్రి ఆపని నెరవేర్చి జాన్సన్‌కు లేఖవ్రాశారు. అమెరికా విధానాలతో ఏకీభావము ఉండకపోయినా అమెరికా స్వయంగా చెబుతున్నప్పుడు తాను విశ్వసిస్తున్నానని రష్యా ప్రధాని కోసిగిన్ అభిప్రాయము వెల్లడించాడని శ్రీ శాస్త్రి జాన్సన్‌కు వ్రాసిన లేఖలో ఉంది.

## చలనచిత్రాలకు టెలివిజన్‌కు పోటీలేదు

### సోవియట్ చలనచిత్ర ప్రతినిధివర్గం వివరణ

హైదరాబాదు, ఏప్రిల్ 2

టెలివిజన్ చలనచిత్ర పరిశ్రమల మధ్య రష్యాలోపోటీ ఏమీలేదనీరెండూ ప్రభుత్వ విధానాలలోని రంగాలేనని నగరానికివచ్చిన సోవియట్ చలనచిత్ర ప్రతినిధివర్గం వేటిఉదయం విలేఖరుల గోష్ఠిలో వెల్లడించారు. టెలివిజన్ ద్వారా ప్రసారానికి అనువుగాని కథా సంవిధానంగల చిత్రాలనే చలనచిత్రాలుగా తీస్తామని అయినా ప్రేక్షకులకిసినిమా చూపినప్పుడుండే అనుభూతిని టెలివిజన్ చూపినప్పుడు ఉండదని ప్రతినిధివర్గ సభ్యులు తెలిపారు ప్రతిరోజూ రష్యాలో 225 చిత్రాలు దాకా నిర్మాణమౌతాయి.

చలనచిత్రకళాకారులు సాంకేతిక నిపుణులు యావన్మంది రష్యాలో ఏదో ఒకస్టుడియోకు అనుబంధించిన ఉద్యోగులే కాబట్టి వారికి వెలవరి వేతనాలుంటాయనీ వారిహారి చిత్రాలువిడుదలైనాక మరికొంత ధనం చెల్లిస్తుంటాయనీ వారుచెప్పారు నిర్మాతలు కళాకారులమధ్య లాభాలు ఏమీ ఉండవక్కరలేదనీ నిర్మాత లెవరైనా ఎన్నిలోపచ్చునని కళాకారులు తమకు ఇష్టంలేని పాత్రలను నిరాకరించనూ వచ్చునని వారన్నారు.

విదేశాలతోకలిసి చిత్రాలుతీయడానికి రష్యాకుఅభ్యంతరంలేదనీమునుపు యూనివర్సిటీల చట్టాల సవరణబిల్లుకు ఆమోదం ఎక్కడికక్కడ ఓటుకు కరువుతత్వం హెచ్చింపు ధాన్యం లెవీపద్ధతిమార్పు మున్నగునవి పేర్కొన్నారు. శాసనసభలలో ప్రభుత్వ పరిధి చాలా స్వల్పమైనది కాబట్టి ఓటరుకు సంబంధించిన ప్రతిసమస్యనూ శాసనసభ చర్చించాలనీ కేవలం ప్రధానమగు పోలీసు విషయాలు ఉన్నతస్థాయిని శాసన సభముందుకు వస్తాయనీ స్వల్పసమస్యలన్నీ పంచాయతీల స్థాయిలో పరిష్కారం కావాల్సి ఉంటుందనీ శ్రీ చెన్నేటి విశ్వనాథం అభిప్రాయం వెల్లడించారు ప్రశ్నోత్తరాల సమయాన్ని 2 గంటలకు పెంచాలని కూడా ఆయన సూచించారు.

### శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పత్రికా గోష్ఠి

నేడు రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కూడా పత్రికాగోష్ఠి జరిపి కాంగ్రెసును ఓడించడానికిగాను భిన్నదృక్పథాలుగలిగి నప్పటికీ వివిధ ప్రతిపక్షాలమధ్య ఎన్నికల రంగంలో సర్దుబాట్లు అవసరమని తెలిపారు. స్వతంత్ర పార్టీలోను ఇతర మతపాక్షిక సంస్థలలోను కమ్యూనిస్టు పార్టీ ఇలాంటి సర్దుబాటుకు దిగకుండా అన్న ప్రశ్నకాయనఇదమిత్థమైన జవాబివ్వకుండా ఆలోచిస్తామని పేర్కొన్నారు. శాసనసభలలో ప్రభుత్వ పరిధి చాలా స్వల్పమైనది కాబట్టి ఓటరుకు సంబంధించిన ప్రతిసమస్యనూ శాసనసభ చర్చించాలనీ కేవలం ప్రధానమగు పోలీసు విషయాలు ఉన్నతస్థాయిని శాసన సభముందుకు వస్తాయనీ స్వల్పసమస్యలన్నీ పంచాయతీల స్థాయిలో పరిష్కారం కావాల్సి ఉంటుందనీ శ్రీ చెన్నేటి విశ్వనాథం అభిప్రాయం వెల్లడించారు ప్రశ్నోత్తరాల సమయాన్ని 2 గంటలకు పెంచాలని కూడా ఆయన సూచించారు.

### శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు పత్రికా గోష్ఠి

నేడు రాష్ట్ర శాసనసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు కూడా పత్రికాగోష్ఠి జరిపి కాంగ్రెసును ఓడించడానికిగాను భిన్నదృక్పథాలుగలిగి నప్పటికీ వివిధ ప్రతిపక్షాలమధ్య ఎన్నికల రంగంలో సర్దుబాట్లు అవసరమని తెలిపారు. స్వతంత్ర పార్టీలోను ఇతర మతపాక్షిక సంస్థలలోను కమ్యూనిస్టు పార్టీ ఇలాంటి సర్దుబాటుకు దిగకుండా అన్న ప్రశ్నకాయనఇదమిత్థమైన జవాబివ్వకుండా ఆలోచిస్తామని పేర్కొన్నారు. శాసనసభలలో ప్రభుత్వ పరిధి చాలా స్వల్పమైనది కాబట్టి ఓటరుకు సంబంధించిన ప్రతిసమస్యనూ శాసనసభ చర్చించాలనీ కేవలం ప్రధానమగు పోలీసు విషయాలు ఉన్నతస్థాయిని శాసన సభముందుకు వస్తాయనీ స్వల్పసమస్యలన్నీ పంచాయతీల స్థాయిలో పరిష్కారం కావాల్సి ఉంటుందనీ శ్రీ చెన్నేటి విశ్వనాథం అభిప్రాయం వెల్లడించారు ప్రశ్నోత్తరాల సమయాన్ని 2 గంటలకు పెంచాలని కూడా ఆయన సూచించారు.

## రానున్నఎన్నికల్లోప్రతిపక్షాలవంధ్యాఅంగీకారం

### కాంగ్రెసును ఓడించేందుకు అవసరమని శ్రీ మెమోరి, శ్రీ పిల్లలమర్రి ఏకీభావం

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఇన్నాళ్ళు కాంగ్రెస్‌వ్యతిరేకులు ప్రభుత్వవ్యవస్థలు ప్రజాస్వామ్యవ్యవస్థల్ని తమ పార్టీదృఢవైఖరితోడానికే నిర్మించుకుంటూవస్తున్నాయనీ కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా అధికారములోఉన్న ఏ కాంగ్రెసువాదిగాని మంచిగా వ్యవహరించాలన్నా సాధ్యపడని పరిస్థితులున్నాయనీ కాగా కాంగ్రెసును గద్దెదింపాలన్నా కనీసం కాంగ్రెసు వలుకు జారి తగ్గించాలన్నా ప్రతిపక్షాలన్నీకలిసి కట్టుగా ఒకసాధారణ ఎన్నికల ప్రణాళికతో రంగములోప్రవేశించడం అవసరమని రాష్ట్రశాసనసభ నేషనల్ డెమోక్రాట్ల నాయకుడు శ్రీ చెన్నేటి విశ్వనాథం అభిప్రాయంవెల్లడించారు. ప్రతిపక్షాలుకలిసి ప్రత్యామ్నాయప్రభుత్వం ఏర్పాటుచేయగలగాలంటే వాటిమధ్య ఇచ్చిపుచ్చుకోలు తత్వము ఏర్పడాలని లేకుంటే కాంగ్రెసుకు తిరుగు లేదన్న భావం ప్రజల్లో పేరుకుంటుందనీ శ్రీ చెన్నేటి మాటాడించారు.

శ్రీ చెన్నేటి విశ్వనాథం నేడు విలేఖరులగోష్ఠిలోమాట్లాడుతూ రానున్న ఎన్నికలకు ఒకే ఎన్నికల ప్రణాళికతో పరిచేసే విధంలేదనీ పరిశీలించడానికి తాను రాష్ట్రంలోని అన్ని ప్రతిపక్షాల నాయకులనూ రావించి చర్చించదలిచినట్లు ప్రకటించారు- శాసనసభ మితవాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు మరికొందరు స్వతంత్రపార్టీ ముఖ్యులతో తానీ విషయము ఈవారే కదల వేశానన్నారు.

ప్రస్తుత శాసనసభా సమావేశంలో ప్రభుత్వం మొదటచేసిన అనేక పొరబాట్లను సరిదిద్దుకోడం జరిగిందంటూ ఇండియా, ప్రెస్సు, తదితర సోషలిస్టు దేశాలతోకలిసి రష్యాచిత్రాలు తీసిందని ప్రతినిధివర్గసభ్యులుచెప్పారు.

ఈ ప్రతినిధి వర్గం నేడు ముఖ్యమంత్రి ప్రభోనందరెడ్డిని సమాచార మంత్రి శ్రీ బి. వి. గురుమూర్తిని కలిసారు. సినిమా నిర్మాణానికి జాలిల చిత్రాల నిర్మాణంపట్ల ప్రభుత్వం శ్రద్ధవహించాలని 'బాక్ ప్రొమ్టు' దర్శకుడు అలెగ్జాండర్ రో ముఖ్యమంత్రికి సూచించారు,

రేపు ఈ ప్రతినిధివర్గం సాలార్‌జంగ్ మ్యూజియం దర్శిస్తుంది. ఎల్లుండి విరుగవర్నరుతో తేనేరు పేనిస్తారు. ఆ సాయంత్రం నగరంలో స్థిరపడిన ప్రముఖులు శ్రీ ఎ. నాగేశ్వర రావునుకలిసివీరు శ్రీ సారథిస్టుడియోస్ నుదర్శిస్తారు 6 వ తేదీన ప్రతినిధి వర్గం నాగార్జునసాగర్ వెళ్ళివస్తుంది 8వ తేదీసాయంత్రం విరికి హైదరాబాద్ ఫిలిం ఛేంబర్ అల్పాహారవిందుచేస్తుంది, 7 వ తేదీ మధ్యాహ్నం వీరు ఢిల్లీ మీదుగా లండన్ వెళ్తారు,

## జాతీయ రహదారుల నిర్మాణం శీఘ్రంగా పరిపూర్తి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

దేశంలో కొత్త జాతీయ రహదారుల నిర్మాణం ప్రారంభించేముందు 14925 మైళ్ళ పొడవున నిర్మితమైన రహదారుల నిర్మాణం పని సాధ్యమయినంత త్వరలో పూర్తి చెయ్యవలసిఉన్నదనీ, కలుపుదారులు, నదులపైరోడ్డు వంతెనలు మొదలయినవి పూర్తిచేసి ఈ రహదారులను పూర్తిగా విడియోగంలోకి తినుకొని రావలసిఉన్నదనీ కేంద్ర రవాణా, విమానయాన వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ పి. ఎం, పూనాచా ఇక్కడ జరిగిన ఈ మంత్రిత్వశాఖ లాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సమావేశంలో తెలియచేశారు మహారాష్ట్ర, మైసూరు రాష్ట్రాలలోపల్నిరుకోస్తా రహదారినిర్మాణం అక్కడక్కడ కొన్ని వంతెనల నిర్మాణం మినహా గాడాపు పూర్తి కావచ్చిందనీ, కేరళలో ఈ రహదారి నిర్మాణము రెండు సంవత్సరాలలో పూర్తి కాగలదనీ కేంద్ర మంత్రి తెలియచేశారు.

ఆసియా దరాదారి నిర్మాణం విషయము ప్రస్తావిస్తూ భారత దేశము నిర్మించవలసినంత మేర ఈ రహదారి పూర్తి కావలసివచ్చిందనీ ఈదరాదారి నిర్మాణానికి మనకు విదేశీ సహాయము ఏమీ అవసరంలేదనీ, అయితే కొత్త మార్పులలో అభివృద్ధి చెయ్యడానికి విదేశీ సహాయం వాంఛనీయమేనని, ఆసియా దూరప్రాచ్య దేశాల ఆర్థిక వ్యవహారాల సంఘం ద్వారా యిటువంటిసహాయం సంపాదించడానికి ప్రయత్నం జరుగుతున్నదనీ కూడా ఆయన తెలియచేశారు. నేపాలగరం ప్రాజెక్టును గురించి ప్రస్తావిస్తూ ఆయనసాంకేతిక సలహా సంఘమునివేదిక అందితేనే గాని ఈ ప్రాజెక్టు శీఘ్రంగా అమలు పరచడానికి వీలులేదనీ అయితేఇందుకు సంబంధించిన ప్రారంభ చర్యలు తీసుకోవడం జరిగిందనీ సభ్యులకు తెలియచేశారు.

## పార్టీనాయకత్వం పట్ల కాంగ్రెసు ఎం-పిల వివర్శ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సమావేశం నేడు రెండు రగంటల పాటు ఆత్మపరీక్షతో ఆత్మవిమర్శతో గడిచింది కాంగ్రెసు ఎం.పిలు పార్టీ ముఖ్యులు నాయకులు సమక్షంలో ఉంచుకొన్నట్లు వ్యవహరించక లేనపి పార్టీ పాలసీకు అవరణకు లగ దండడంలేదనీ నేడుఎం. పి లువిమర్శించారు.

బుధవారంనాడు లోకసభలో ఎస్. ఎస్. పి. సభ్యులప్రవర్తన ఆధారంగా చర్చ పొరసూపింది పార్లమెంటులో ప్రతిపాదాలు అల్లర్లు జరిపితే తగురీతిని ఎదుర్కొనే శక్తియుక్తులు ప్రభుత్వ నాయకులలోను మంత్రులలోను కనిపించడంలేదని విమర్శలువ చ్చాయి. పార్లమెంటులో పార్టీ వ్యవహరణను గురించి ఎక్కువగా చర్చించబడింది పార్లమెంటులో క్రమశిక్షణ [illegible] అరుపులు పనిపరిచడానికి కాంగ్రెసు [illegible] అవసరమున్నదా [illegible] లోగాని పార్టీలు [illegible] తున్నాయి పార్లమెంటు [illegible] కూడా సభలు [illegible] ఉంచుకొని [illegible] శక్తులా [illegible] మధ్య [illegible] లేదని సభ్యులు విమర్శించారుకూడా.

సంఖ్యాబలాన్నిబట్టి ప్రశ్నోత్తరాల సమయంలో కాంగ్రెసు [illegible] ప్రాధాన్యం లభించాలని వీరుతోరారు పార్టీలిచ్చులు కూడా పార్లమెంటులో మాట్లాడేవారిని ఎన్నుకోడములో సరిగా లేదని విమర్శించబడింది పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి లోకసభా నాయకుడూ అయిన శ్రీ సత్యనారాయణసిన్హా ఈసమయాన్ని పరిశీలించ బడగలవని వాగ్దానంచేశారు

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ సభ్యులలో పాల్గొన్నవారు: శ్రీయుతులు ఆర్. కె. ఖాదిల్కర్, శాంతిలాల్ కాంతా, తంగర్ యూ ఆజాదు బి. కె. పి. విస్తా, ఎ. ఎం. సిద్దు, ఎ. కే. గుప్తా, జి. ఎస్. ధిల్లన్, ఎస్. ఎస్. తకురేది మోహన్ ధారియా, శ్యాంలాల్ సరావు లిఖారి మిశ్రా.

హోంమంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా పార్లమెంటులోను శాసనసభలలోను ఈ మధ్య ప్రతిపక్షాలు సాగిస్తున్న అల్లర్లను ప్రస్తావించి పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి [illegible] గోతులు తవ్వాలని ప్రతిపక్షాలు ప్రయత్నిస్తున్నప్పుడు కాంగ్రెసువారు అప్రమత్తత చేసుకొని దృఢంగా వ్యవహరించాలన్నారు.

## తొండల గోపవరంలో కలరాకు 28మంది బలి

### మధిర తాలూకా గ్రామాలలో మంచినీటి కరువు పరిస్థితులలో ఈవ్యాధి వ్యాపిస్తున్నదట

ఖమ్మం, ఏప్రిల్ 2

మధిర తాలూకాలోని తొండల గోపవరం కార్మికవాడలో గత నాల్గు దినాలుగా కలరావ్యాధి ముమ్మరించి 28 మంది చనిపోయినట్లు నేడిక్కడికి సమాచారంఅందింది. ఈవ్యాధి ప్రబలిన మరో దిగ్రామాలకుకూడా వ్యాపించడంతో గ్రామస్తులు భయాందోళనలు చెందుతున్నారు.

మన్నా28న కలరావ్యాధిలక్షణాలు కనిపించిన వెనువెంటనే ఆరోగ్యశాఖాధికారులు 1810గ్రామాలవారికి కలరా నిరోధక ఇంజెక్షన్లుఇచ్చారు.

మధిరతాలూకా గ్రామాల్లో మంచినీటి కరువువచ్చిందనందున తొండలగోపవరం ప్రజలు చెరువు మురికినీరు వాడినందున కలరావ్యాధిప్రబలినట్లు ఆరోగ్యశాఖాధికారులు తెలిపారు కొన్ని పశువులు కుక్కలుకూడాచనిపోయాయి.

గోపవరం గ్రామంపెద్ద శ్రీ నలమల రామయ్య ప్రభుత్వాధికారులకు విజ్ఞప్తి చేస్తూ గ్రామాన్ని నిషిద్ధ ప్రాంతంగా ప్రకటించి వ్యాధినిరోధకచర్యలుగైకొనాలని కోరారు.

## వెనుకబడిన తరగతుల వారి సంక్షేమాభివృద్ధికై తీవ్ర కృషి

న్యూఢిల్లీ ఏప్రిల్ 2

పర్యావరణ, సాంఘిక సంక్షేమ మంత్రిత్వశాఖ శాలూకు పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంప్రదింపుల సంఘ సమావేశంలో కేంద్రమంత్రి శ్రీ ఆళ్వా మేహతా వెనుకబడిన తరగతుల వారికి ఇండస్థలాలు, భూములులేని కార్మికులకు భూములుకేటాయించడం, అంగవైకల్యం ఏర్పడిన వారికి తగిన శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించడము వంటి విషయాలతోపాటు సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన వివిధ అంశాలపై తమ అభిప్రాయాలు తెలియజేయ వలసిందిగా సభ్యులను కోరారు- శ్రీ మేహతా ఈ శాఖ మంత్రి అయిన తర్వాత ఈ శాఖ శాలూకు సంప్రదింపుల సంఘ సమావేశానికి అధ్యక్షత వహించడం ఇదే మొదటిసారి- కేంద్రమంత్రి తమప్రసంగంలో ప్రతి రాష్ట్రంలోనూ సాంఘిక సంక్షేమ కార్యక్రమాలు ఎంతవరకు అమలు జరిగినదీ ఇటుతర్వాత సమావేశాలలో సమీక్షించడం జరుగుతుందని అన్నారు.

ఈ సమావేశానికి హాజరైనవారిలో సాంఘిక సంక్షేమశాఖ ఉపమంత్రి శ్రీమతి ఎ. చంద్రశేఖర్ ఈ మంత్రిత్వశాఖ కార్యదర్శి శ్రీ డి. సి. దాస్ ఈ శాఖకు చెందిన ఇతర ఉన్నతోద్యోగులు కూడా ఉన్నారు- సభ్యులు ప్రస్తావించిన కొన్ని అంశాలనుగురించి వివరిస్తూ శ్రీమతి చంద్రశేఖర్ వెనుకబడిన తరగతులవారి సాంఘిక, ఆర్థిక పరిస్థితులు మెరుగు పరచడానికి ప్రభుత్వము అన్ని విధాలా హృదయపూర్వకంగా కృషిచేస్తున్నదనీ, 1951 నుండి సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు క్రమంగా ఎక్కువమొత్తాలు కేటాయించడం జరుగుతున్నదనీ తెలియచేశారు.

## ఢిల్లీ మీపానప్రయోగశాలల్ని సందర్శించినఎం.పి. ల నిర్ణయం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

నేడిన్ పార్లమెంటరీ విధానాల్ని అనుసరించడం ద్వారా భారతీయుల్ని అవమానించినట్లవుతుందని రెట్టింపు చేయగలరని నిర్ణయించారు పార్లమెంటు సభ్యులు 50 మంది నేడు వ్యక్తపరచారు.

ఢిల్లీ సమీప గ్రామాలలో కొన్నిప్రయోగశాలలు ఈ ఎంపీలు సందర్శించారు. ఇక్కడ కొత్తతరహా మెస్సాగోపుమరకాలు పండిస్తున్నారు ఈ మెక్సికో గోధుమరకం సాగుచేయగా ఎకరాకు 50 మణుగులధాన్యాలు లభించిందని మామూలు గోధుమరకాలయితే ఎకరాకు 30 నుండి 25 మణుగుల లాభమిస్తుందనీ రైతులు పార్లమెంటు సభ్యులకు తెలిపారు.

తగురీతిని భూమిని పదునుచేయడం తగిన నీటివసతి సాగిస్తే ఎకరాకు 75 మణుగుల గోధుమ కూడా లభిస్తుందని పామెస్లంటు సభ్యులు సందర్శించిన ఒక యాంత్రిక వ్యవసాయక్షేత్రంలోని రైతులు తమ అభిప్రాయము వెల్లడించారు

## జగద్గురు శ్రీ శంకరాచార్య కరీంనగర్ జిల్లా పర్యటన

కరీంనగర్, ఏప్రిల్ 2

శృంగేరి పీఠాధిపతి జగద్గురు శ్రీ శంకరాచార్య ఏప్రిల్ 14 నుండి మే 2 వరకూ కరీంనగర్ జిల్లాలో పర్యటిస్తారు. ఆయన వేములవాడలో ఏప్రిల్ 21 నుండి 23వరకు ధర్మపురిలో మే 1, 2 తేదీలందు ఉంటారు. శ్రీ శంకరాచార్య కాళేశ్వరం, కమలాపూర్, వంగర ముల్కనూరు, హుజూరాబాదు, కొత్తపల్లి, హుస్నాబాద్, కరీంనగర్‌లను కూడా దర్శిస్తారు.

## కరైకాల్ వర్తకుల హర్తాళ్

కరైకాల్, ఏప్రిల్ 2

కరైకాల్ వర్తకులు ఈవేళ అమ్మకంపన్ను విధింపుపట్ల రవనగాహర్తాళ్ జరిపారు.

కాటిల్లుపై అమ్మకంపన్ను వర్తించదు స్థానికంగా తయారయ్యేమద్యం అరకపైత నైనాల్గున్నరశాతంఅమ్మకం పన్ను విధించబడింది. పుదుచ్చేరి వర్తకులు హోం మంత్రి శ్రీ నందాకుతంతి పంపుతూ తాము పన్నుకు వ్యతిరేకము కామని కాని పన్నువిధి పులోని వర్తకాలాన్ని గమనించాలనికోరారు.

ఏజెంట్లు:

ఓం ట్రేడింగ్ కంపెనీ

5-2-157, రాష్ట్రపతిరోడ్,

సికింద్రాబాద్ అం॥ప్ర

ఫోన్: 74768


సెంట్రల్ రైల్వే

## టెండర్ నోటీస్

నాందేడ్ రైల్వేస్టేషన్ సమీపమున 850/11-12 కిలోమీటర్ల వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణమునకు సంబంధించి సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) వారి టెండర్ నోటీసు నెం. SC.W.N. 186/W/128 తేది: 11-3-66 ప్రకారం టెండర్లు స్వీకరించే ఆఖరు తేదీని 7-4-66 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు పొడిగించనైనది. టెండర్ ఫారములు 6-4-66 మధ్యాహ్నం 12-0 గంటల వరకు వ్యక్తిగతంగా పొందవచ్చును. టెండర్లు 7-4-66 సా॥ 15-30 కు తెరువబడును. ఒరిజినల్ టెండర్ నోటీసు ఇతర నిబంధనలు మార్పులేకుండా వుండును.

సెంట్రల్ రైల్వే

## టెండర్ నోటీస్

నాందేడ్ రైల్వే స్టేషన్ సమీపమున 849/1-2 కిలోమీటర్ల వద్ద రోడ్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణమునకు సంబంధించి సికింద్రాబాద్, సెంట్రల్ రైల్వే సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) వారి టెండర్ నోటీసు నెం. SC W N. 186/W/132 తేది: 26-2-66 ప్రకారం టెండర్లు స్వీకరించే ఆఖరుతేదీని 5-4-66 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు పొడిగించనైనది. టెండర్ ఫారములు 4-4-66 మధ్యాహ్నం 12-0 గం॥ వరకు వ్యక్తిగతంగా పొందవచ్చును. టెండర్లు 5-4-66 మధ్యాహ్నం 15-30 కు తెరువబడును. ఒరిజినల్ టెండర్ నోటీసు ఇతర నిబంధనలు మార్పులేకుండా వుండును.


## ప్లాట్లు అమ్మకం

హిమాయత్‌నగర్, స్వతంత్రపార్టీ ఆఫీసు వద్ద మరియు హిమాయత్‌నగర్‌లో తాజ్‌మహల్ హోటల్ వద్ద "నటరాజ్ విల్లా" ప్రక్కన మున్సిపల్ లేఔట్, సర్వేడివిజన్ చేసిన ప్లాట్లు నెం. 4 5, 6, 7, 9, 10, వైశాల్యం 350, 287 427, 348, 490, 567 చ.గజములు, మరియు ప్లాట్లు: 1, 3, 5, వైశాల్యం 288, 550, 359, చ.గజములు గలవి అమ్మకమునకు గలవు.

సంప్రదించండి:

సుందర్ బాబు

3-6-779, హిమాయత్‌నగర్,

తాజ్‌మహల్ హోటల్ వద్ద,

ఫోన్: 34'54.


సెంట్రల్ రైల్వే

## ప్రకటన

జాలాగూడ లోకో వర్క్‌షాపులో 2 సంవత్సరములు కొరకు 1-5-66 నుండి పైకిల్ కంట్రాక్టు నడుపుటకు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్ నోటీసు ఆఖరు తేది 20-4-66 మ॥ 18-0 గం॥ టెండర్ ఫారములు సికింద్రాబాద్ డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) కార్యాలయము నుండి 10-4-66 వరకు పోస్టువ్వారా మరియు 19-4-66 మ॥ 12-0 గం॥ వరకు వ్యక్తిగతంగా పొందవచ్చును.

రేపటినుండి గురువారం వరకు

ప్రతిరోజు ఉ॥ 11-30కు ఆట:

## గురువును మించిన శిష్యుడు

తా: కాంతారావు, కృష్ణకుమారి, రాజబాల, రాజశ్రీ, ముక్కామల, బాలకృష్ణ.

కమల్ - హైదరాబాద్

చాంద్రి పరాభవ సం॥

చైత్ర శుద్ధ త్రయోదశి

రా 11-12 పూట రా 12-1

ఉద 9-51 మొ॥ 1-22 వరకు

(శాలివాహనశకము: 13-1-1888)

3-4-1966 ఆదివారము

చాంద్ర పరాభవ సం॥

చైత్ర శుద్ధ చతుర్దశి

రా 7-58 ఉత్తర ఫల్గుని రా 9-36

ఉద 6-37 మొ॥ 8-3 వరకు

పునః తెల్ల 5-8 నుంచి

(శాలివాహనశకము: 14-1-1888)

4-4-1966 సోమవారము


# గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

3 ఏప్రిల్ 1966 ఆదివారం


## ఉక్కు కర్మాగారం: శ్రీకామరాజ్ సూచనలు

—(o)—

ఐదవ ఉక్కు కర్మాగారపు ఏర్పాటుకు విశాఖపట్టణం అనువైన స్థలమని అమెరికన్ కన్సార్టియం వారు సూచించారు వీరి సూచనవల్లనైనా ఐదవ ఉక్కు కర్మాగారం మనకు లభిస్తుంది గదా అని ముక్కోటి ఆంధ్రులూ సంతోషించారు. వార్తాపత్రికలు ఈ వార్తను ప్రముఖంగా ప్రకటించాయి.

కన్సార్టియం సూచించింది కనుక కర్మాగారం మనకే వస్తుందని తెలుగువారనుకొన్నారేగాని, ఈ సూచనను కేంద్రం ఆమోదించవలసి వుంటుంది; ఈ విషయ నిర్ణయంలో పొరుగు రాష్ట్రాల వారి ప్రభావం ఉండవచ్చునన్న సంగతే మనం మరచాం.

కేంద్రం ఏ నిర్ణయమూ ప్రకటించక పూర్వమే ఐదవ ఉక్కుకర్మాగారం మా రాష్ట్రానికే కావాలంటూ, ఉత్తర ప్రదేశ్, మైసూరు, మద్రాసు రాష్ట్రాలవారు కోరసాగారు "అమెరికన్ కన్సార్టియం అంచనా తప్పు; మా రాష్ట్రములో కర్మాగారం నిర్మిస్తే ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయని మధ్య ప్రదేశ్ వారు ప్రతిపాదన చేశారు

ఉక్కు మంత్రి మనవారు కనుక కర్మాగారం మనకే వస్తుందని అశించాం తాష్కెంట్ వెళ్లేముందు ప్రధాని శ్రీ లాల్ బహాదూర్ శాస్త్రి ఫతేమైదాన్ స్టేడియంలో ప్రసంగించినపుడు, కర్మాగారం ఏర్పాటు పై స్పష్టమైన ప్రకటన చేయుమని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కోరారు. శ్రీ శాస్త్రి పాము చావకుండా బడితె విరక్కుండా వ్యవహరించారు.

అదే స్టేడియంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కామరాజ్ ఉపన్యసిస్తూ మద్రాసు, మైసూరు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలలో చిన్నపాటి కర్మాగారాలను ఏర్పాటు చేయటాన్ని గూర్చి ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఇదీ నిర్ణయం కాదు; ఆలోచన మాత్రమే! వీటి ప్రారంభానికి "ఆర్థిక" ఆటంకాలున్నాయట!

రామచంద్రిపురంలో ఏర్పాటు కావలసిన భారీ విద్యుత్ కర్మాగార యూనిట్‌ను రెండుగా చీల్చి పావీ బాయిలర్పు ప్లాంటును మద్రాసు సంగ్రహించి సంగతిని ఈ సూచన గుర్తుకు తెస్తుంది.

దక్షిణాది రాష్ట్రాల మూటిని సంతృప్తిపరచుటకు, ఈ ఐదవ కర్మాగారాన్ని మూడు ముక్కలు చేయబోతున్నారా అన్న సందేహానికి బారితీస్తున్నది "ఆర్థిక చిక్కుల" పేర ఈ చిన్న కర్మాగారమైనా ఎపుడు ఏర్పాటవుతుందో!

ఇంతటి అనిశ్చిత పరిస్థితులలో మన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి నాగార్జున సాగర కాలంలో ఐదవ ఉక్కు కర్మాగారం ఏర్పాటు కాగలదని విశ్వసించటం, కేంద్రపు నిర్ణయం కూడా రెండు వారాలలో వెలువడగలదని ప్రకటించటం ఆందోళన చెందుతున్న రాష్ట్ర ప్రజలకు కొంత ఉపశమనాన్ని కలుగచేయగలదేమో కాని విశ్వాసాన్ని మాత్రం కలిగించదు.

## ఉధాంతుతో భారత ప్రధాని ఏకాంత సమావేశం

భారత-పాకిస్తాను సంబంధాలూ, వియత్నాం సమస్యా చర్చించబడినట్లు భావన

ఐక్యరాజ్యసమితి, ఏప్రిల్ 2

భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఉధాంట్‌తో పదిహేను నిమిషాల పాటు ఏకాంతంగా చర్చలు జరిపారు తరువాత చర్చలలో ప్రధాని సలహాదారులుకూడా పాల్గొన్నారు

చర్చలఅనంతరం ఉధాంటు పత్రికా ప్రతినిధులతో ముచ్చటిస్తూ వియత్నాం, భారత-పాకిస్తాన్ సంబంధాలు చర్చల సందర్భములో ప్రస్తావనకు వచ్చినట్లు చెప్పారు-

తాష్కెంటు ఒప్పందాన్ని భారత దేశం అమలు పరచుట లేదని పాకిస్తాన్ కార్యదర్శికి చేసిన ఫిర్యాదువిషయం కూడా చర్చకు వచ్చినట్లు అభిజ్ఞవర్గాల వారంటున్నారు.

పాకిస్తాన్ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్లు భారత ప్రధాని ఉధాంటుకు నివేదించారట.

ఆఫ్రికా-ఆసియా దేశాల ప్రతినిధుల సమావేశములో ప్రసంగిస్తూ తాష్కెంటు ఒప్పందాన్ని భారతదేశం అమలు జరపటాన్ని ప్రధాని వివరించారు.

ప్రపంచం ఇప్పటికే రాజకీయ పాకిపదికపై విభజింపబడివున్నదనీ, జాతి భేద ప్రాతిపదికపై కూడా విభజింపబడితే ప్రపంచశాంతికే భంగం కలుగుతుందని ప్రధాని అన్నారు-

....

## ప్రధాని ఇందిర ఈద్ అభినందనలు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి. అమెరికానుండి నేడు బ్రిడ్‌వండుగ సందర్భములో ఈద్-ఉల్-జుహా-అభినందనలు తెలుపుతూ ప్రజలకు "ఈద్ ముబారక్" అందజేశారు.

---

## సంత్ ఫతేసింగు ఏకాంతవాస నిర్ణయం

అమృతసర్, ఏప్రిల్ 2

సలహాయి అయిదు రోజుల పాటు ఏకాంత వాసం గడప దలచినట్లు అకాలీ నాయకులు సంత్ ఫతేసింగు ప్రకటించారు-

ఈ కాలములో తామెవరితోనూ, అఖరుకు అకాలీ అగ్రనాయక సహచరులతో కూడా ముచ్చటించమని సంత్ ప్రకటించారు- పంజాబీ సుబా ఏర్పాటాన్ని ఆశించిన సిఖ్ పార్టీ నేతలూ, పూజాదిభులు నిరసించదలచినట్లు చెప్పారు.

చండీఘడ్ పంజాబీమాట్లాడే ప్రాంతములో ఉంది గనుక, అది సుబా రాజధాని నగరంగానే ఉంటుందని సంత్ ప్రకటించారు.

---

## భారత వైమానిక సామర్థ్యం

వైమానిక దినోత్సవ ప్రసంగంలో రక్షణ మంత్రి ఉగ్గడింపు

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

భారతరక్షణవ్యవస్థకు వయిమానిక దళం యెంతో అవసరమని నిన్న రేడియోలో ప్రసంగిస్తూ భారత రక్షణ మంత్రి శ్రీ చవ్‌వన్ చెప్పారు-

ఆకాశ రక్షణకే కాని, పోరాడుతున్న సైన్యానికులకు సహాయం కొనిపోవటంలో కూడా ఈదళం ఎంతో ముఖ్యపాత్రను నిర్వహిస్తున్నట్లు రక్షణమంత్రి చెప్పారు

భారతవయిమానిక దళ దినోత్సవ సందర్భములో ప్రసంగిస్తూ రక్షణ మంత్రి ఈవిషయాన్ని చెప్పారు-

గతంలో వయిమానిక దళ సిబ్బంది చేర్పును ప్రదర్శించారనీ, భవిష్యత్‌లో కూడా తమకుఅప్పగించిన బాధ్యతను నిర్వహించగలరని వీరుచెప్పారు.

హైదరాబాద్ నగరములో ప్రారంభించబడిన సోవియటు చలన చిత్రోత్సవములో పాల్గొనడానికి నిన్న విచ్చేసిన సోవియటు ఫిలిం యూనిటుకు బేగంపేట విమానాశ్రయములో రాష్ట్ర సమాచారశాఖ డైరెక్టరు స్వాగతము చెప్పారు.

# అమెరికా సహాయంతో పాటు రాజకీయమైన ఆంక్షలు ఏవీలేవు

## అమెరికా పర్యటనానుభవాల్ని వివరిస్తూ శ్రీమతి ఇందిర స్పష్టీకరణ

న్యూయార్కు, ఏప్రిల్ 2

తన అమెరికాసందర్శన సంతృప్తికరంగావుందని ప్రెసిడెంట్ జాన్సన్‌తో జరిపిన సంభాషణలు ఫలప్రదమైందుకు తృప్తితో తిరిగి వెడుతున్నానని గత రాత్రి భారత ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి చెప్పిడించారు.

తన పర్యటన ముగుస్తున్నసందర్భంలో న్యూయార్కులో భారతీయ ప్రతినిధులతో ముచ్చటిస్తూ తమ పర్యటన అనుభవాలను వారు వివరించారు

తన ఐదు రోజుల పర్యటనలో అమెరికాతో భారతదేశ సుహృద్భావ స్నేహ సంబంధాలను పునరుద్ధరించే ప్రయత్నంచేశానని ఆమె అన్నారు అమెరికన్ ప్రజలు మనస్నేహాన్ని అర్థం చేసుకొన్నారనీ ప్రస్తుతం ఈ స్నేహ వారధి ఆధారముగా కృషి జరగాలని వారు చెప్పారు

ప్రెసిడెంటు జాన్సన్‌తో జరిపిన సంభాషణలను పురస్కరించుకొని భారతదేశానికి అధికంగా సహాయము లభించే అవకాశాలు వున్నాయని అమెరికన్ కాంగ్రెస్ వారిఆమోదంపై అది ఆధారపడి వుండగలదని శ్రీమతి ఇందిర స్పష్టీకరించారు.

సహాయంద్వారా భారతదేశముపై ఎలాంటి వొత్తిడి కూడా జాన్సన్ తీసుకరావాలని ప్రయత్నించలేదనీ వారు చెప్పిడించారు. భారత దేశంలో రూపాయి విలువను తగ్గించేందుకు జాన్సన్ సూచనలు కూడా చేసినట్లు వారు చెప్పారు.

తాష్కెంటు ఒప్పందాన్ని, పాకిస్తాన్‌పట్ల భారత దేశ వైఖరిని ప్రెసిడెంట్ జాన్సన్ పరిశీలించారని. ప్రజాస్వామిక దేశమయిన భారత్‌లో ప్రజల అభీష్టానుసారమే విధానాలు రూపొందించబడగలవని శ్రీమతి ఇందిరా గాంధి ఉద్ఘాటించారు.

---

## రిటైర్డు ఉపాధ్యాయులకు కూడా కరువు భత్యం వర్తింపు

హైదరాబాదు, ఏప్రిల్ 2

ప్రభుత్వోద్యోగం నుండి రిటైర్ అయిన ఉపాధ్యాయులకు కూడా కరువుభత్యం వర్తించబడిందని నిన్న శాసనమండలిలో శ్రీకూర్మాచార్యుల వల్పకాలిక ప్రశ్నకు సమాధానమిస్తూ ఆర్థికమంత్రి డా॥ యమ్. చెన్నారెడ్డి చెప్పిడించారు.

రిటైర్‌మెంట్ తర్వాత మళ్ళీ శాశ్వతాలికముగా నియమించబడిన ఉపాధ్యాయులకు కూడా కరువు భత్యం హెచ్చింపు వర్తింపగలదని మరో ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి చెప్పారు.

---

## రష్యా నుండి న్యూస్ ప్రింట్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

రష్యానుండి ఎక్కువ మోతాదులో న్యూస్ ప్రింటు కాగితం దిగుమతి చేసుకోగలమని నిన్న లోకసభలో వాణిజ్య మంత్రి శ్రీ మనూభాయి షా చెప్పిడించారు

శ్రీ యశ్‌పాల్ సింగ్‌కు ఇచ్చిన వ్రాతమూలక సమాధానంలో మంత్రి పై అంశాన్ని వివరిస్తూ రష్యా 35వేల టన్నులనుండి 1966లో ఆదనముగా 10వేల టన్నులను 1970లో మొత్తం 75వేల టన్నుల న్యూస్ ప్రింటు కాగితాన్ని సరఫరాచేయడానికి అంగీకరించిందని చెప్పారు.

## అరూర్ గ్రామం వద్ద హత్య

అనుమానితుల అరెస్టు

(మా విలేఖరి)

అరూర్, ఏప్రిల్ 2

అరూర్ గ్రామము శివార్లలో గత మాసం27న శ్రీ చిట్టిరెడ్డి వెంటరెడ్డి (50సం॥లు) అనే వ్యక్తిని ఎవరో హత్యచేశారు శవంపై కత్తిపోట్లు వున్నాయి, బలమైనగాయాలు కూడా వున్నాయి. మరుసటిరోజు నల్లగొండ పోలీసు సూపర్నింటెండెంటు శ్రీ ప్రభాకర్ హైదరాబాదు నుండి వచ్చిన పోలీసు కుక్క "జిక్కి"తో పాటు అరూర్ గ్రామానికి హుటాహుటిన వచ్చారు. భువనగిరి డి.యస్.పి శ్రీనివాసులు నాయుడు ఆధ్వర్యాన దర్యాప్తు జరుగుతున్నది.

పోలీసుకుక్క "జిక్కి" గ్రామంలో కాలిగుర్తులు మొదలయినవాటి ఆధారంగా అనుమానితులను వెళ్లగట్టి వారిఇళ్ళనుచూపెట్టగా రామన్నపేట పోలీసు ఇన్స్పెక్టర్ శ్రీ విశ్వేశ్వరి రక్తమరకలున్న దుస్తులు, ఒక కత్తి ఒక కర్రను కనుక్కొన్నారు ఆతర్వాత మార్చి 31న పోలీసులు అనుమానితులు రామచంద్రయ్య, సత్యయ్య, రామస్వామిని అరెస్టు చేశారు ప్రస్తుతం భువనగిరి మున్సిఫ్ మ్యాజిస్ట్రేటు నిందితులను విచారణ నిమిత్తం కస్టడీలో వుంచారు.

భూమి తగాదాల కారణముగా శ్రీ వెంకటిరెడ్డిని హత్యచేసివుంటారని భావించబడుతున్నది.

---

## ఏప్రిల్ 5న కొన్ని బస్తీలకు నీటిసరఫరా బంద్

మరమ్మతులు కారణంగా

హైదరాబాదు, ఏప్రిల్ 2

ముషీరాబాద్‌లోని చిలకలగూడ నీటి రిజర్వాయర్‌లో ఏప్రిల్ 5న కొన్ని మరమ్మతులు చేస్తున్న సందర్భములో ఈక్రింది బస్తీలకు ఏప్రిల్ 5న ఉదయం 9 గం॥ నుండి రాత్రి 9 గంటలకు అవసరమైనంతగా నీరు లభించదని. ఈబస్తీల్లోని ప్రజలు ముందుగానే కావలసిన నీరు నింపుకొని పెట్టుకోవలసిందని కోరబడుతున్నారు.

ముషీరాబాద్, ఖోలక్‌పూర్. జమీస్తాన్‌పూర్, దాయిరా, రాంనగర్, మోరంగడ్డ, విద్యానగర్, అడ్డిక్‌మెట్. బాకారం. అజమాబాద్ నల్లకుంట, చిక్కడ్‌పల్లి. పద్మారావు నగర్, వాకర్‌టవున్, చిలకలగూడ ముస్మద్‌గూడ, మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి, ఉస్మానియాయూనివర్సిటి న్యూటిమన్ రిసర్చ్‌లాబ్, అశోక్ నగర్.

---

## శ్రీ మిహిర్ సేన్ ఈత వాయిదా

మండపం, ఏప్రిల్ 2

భారత దేశములోని ధనుష్‌కోటి నుండి సిలోన్‌లోని తలైమన్నార్ వరకు సముద్రం పరాపరిని ఈదడానికి నిర్ణయించుకొన్న ప్రఖ్యాత ఈత ఛాంపియన్ శ్రీ మిహిర్ సేన్ తన ఈతను వాయిదా వేసుకొన్నారు శ్రీ సేన్‌కు గొంతు నొప్పి పట్టుకున్నందువల్ల డా॥ సలహాపై రెండు రోజుల తర్వాత తన ఈతను ప్రారంభించ గలరు.

శ్రీ మిహిర్ సేన్ పూర్వం బిటిషు ఛానల్ ను ఈదిన అంశం పాఠకులకు తెలిసినదే.

## భారత దేశంపై పాకిస్తాన్ అధ్యక్షులు అయూబ్ ఆరోపణలు

తాష్కెంట్ ఒప్పందాన్ని అమలు జరుపుటలేదట

రావల్పిండి, ఏప్రిల్ 2

కాశ్మీర్ విరమణ రేఖమీదికి మూడు ప్రాంతాలలోని తమసేనలను ఉపసంహరించకుండా, భారతదేశం తాష్కెంట్ ఒప్పందాన్ని ఉల్లంఘించినదని పాకిస్తాన్ ఆరోపించినది. ఏప్రిల్ మొదటి తేదీన చేసిన పత్రికా ప్రకటనలో వీరు పైఆరోపణను చేశారు. పైవాదాలను ఉపసంహరించక తాష్కెంట్ ఒప్పందానికి భారతదేశం ఎసరేలేకుండా చేసిందని అయూబ్ అన్నారు.

సియాల్‌కోట్ ప్రాంతంలోని మూడు స్థావరాల నుండి భారత సైన్యాలు ఉపసంహరించబడలేదన్నారు. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో తాము మరొక సారి చర్చించగా విభారత స్థావరాలనుండి భారత సైన్యాలు ఉపసంహరించబడలేదన్నారు. ఈ విషయాన్ని మంత్రివర్గ సమావేశంలో తాము మరొక సారి చర్చించగా విభారత స్థావరాలనుండి భారత సైన్యాలు ఉపసంహరించబడలేదని చెప్పి చివరకు భారత భూభాగం లోనే భారత సైన్యాలున్నాయని భారత ప్రభుత్వం ప్రకటించిందన్నారు భారత ప్రభుత్వ నేతలలో హృదయ పరివర్తన రాలేదనీ, వివాదాల పరిష్కారానికి ఈ మార్పు అవసరమనీ పాకిస్తాన్ అధ్యక్షులు చెప్పారు.

కాశ్మీరు భారత దేశాంతర్భాగమని భారతదేశ నాయకులు చెబుతూంటే, వివాద పరిష్కారానికి అనువైన వాతావరణం ఎలా ఏర్పడుతుంది అని ప్రశ్నించారు.

ఈ పరిణామాలను తమ ప్రభుత్వం అన్ని మిత్రదేశాలకూ తెలుపుతున్నట్లు కూడా అయూబ్ చెప్పారు.

పాకిస్తాన్‌కువచ్చినపై వారాజ్యాధినేత లీషాల్ చతో సౌహార్దాగమాటంగా చర్చలు జరిపినట్లూ ఉభయ పక్షాలకు అసక్తిదాయకమైన విషయాలపై అంగీకారానికి వచ్చినట్లూ పాకిస్తాన్ అధ్యక్షులు చెప్పారు.

ప్రపంచ శాంతిని, ముఖ్యంగా ఆసియా భూభాగంలో శాంతిని రక్షించుటకు కృషి చేయాలని ఉభయ పక్షాలూ నిర్ణయించినట్లు అయూబ్ చెప్పారు.

---

## ఆం॥ప్ర. గీతపారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ ఎన్నికలు

(మా విలేఖరి)

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఆం॥ప్ర గీతపారిశ్రామిక సహకార సంఘాల ఫెడరేషన్ (హైదరాబాదు) కార్యవర్గ సభ్యుల ఎన్నికలు గతనెల మార్చిలో కరీంనగరంలో జరిగిన సర్వసభ్యుల సమావేశంలో లోడ్డుకు జిల్లాల వారీతగ్గిందివారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

శ్రీయుతులు బి. రాములు గౌడు (యంఎల్ఎ.), అయిసేని లింగయ్య, గౌడు(యంఎల్-సి), సత్తురిలింగయ్య గౌడు డాక్టరు బికల్ రావు, ఈశ్వరయ్య గౌడు (నల్లగొండ), ఎ॥ వెంకటేశ్వర గౌడు, కె. రాజగౌడు, యం. నర్సింహ్మగౌడు- ఆరెల్లబుచ్చయ్య (వరంగల్ మున్సిపల్ అధ్యక్షులు) బి. నారాయణగౌడు, బి. రాఘవులు గౌడుక (తోఅప్ప) ప్రభాకలింగం (గీతాపారిశ్రామిక ప్రధానకార్యదర్శి ఆంధ్ర ప్రదేశ్) గండి మల్లి కార్టూన్ రావు. పి. సూర్యనారాయణగౌడు,

## రక్షణనిధికిలార్సెన్ అండ్ టుబ్రో కంపెనీచే రు 72 వేలు

బొంబాయి, ఏప్రిల్ 2

లార్సెన్ అండ్ టుబ్రో లిమిటెడ్ జాతీయ రక్షణ నిధికి రు 72 వేలు విరాళంగా ఇచ్చారు. ఈ కంపెనీ డైరెక్టర్ ఇంజా ఇతరులు మహారాష్ట్ర గవర్నర్ డా॥పి.వి చెరియన్‌కు పై మొత్తం చెక్కును అందజేశారు

## భువనగిరి సమీపంలో రైలుకిందపడి ఒకవ్యక్తిమరణం

భువనగిరి, ఏప్రిల్ 2

గూడూరు గ్రామ సమీపమున గుర్తు తెలియని వ్యక్తి రైలుకిందపడి మృతిచెందినట్లు తెలుస్తున్నది. భువనగిరి రైల్వే పోలీసు అధికార్లు పంచనామా జరిపి ఆ వ్యక్తి శవాన్ని దహనక్రియకు అప్పగించారు.

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్

## టెండర్ నోటీసు

తేది: 1-4-66

దిగువనుదాహరించిన పనులకు హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీల్డుటెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు కమీషనరుకు అడ్రసుచేస్తూ దిగువ నంతకంచేసిన వారి కార్యాలయానికి 9-4-66 సా॥ 4-0 గం॥ కు అందజేయవలెను. అట్టివి అదేరోజు సా॥ 4-30 కు తెరువబడును. ఉద్దేశ్యంగల కంట్రాక్టర్లు 7-4-66 లోపు టెండర్ ఫారములకు సిటీ ఇంజనీర్‌కు వ్రాతపూర్వకమైన దరఖాస్తు పంపవలెను.

టెండర్ స్పష్టంగా అర్థమయ్యేట్లు వ్రాయాలి. తక్కువ టెండర్ అంగీకరించుటకు మున్సిపల్ కమీషనర్ బాధ్యుడుకాడు. టెండర్ షెడ్యూల్స్ మున్సిపల్ ఆఫీసు నుండి పొందవచ్చును. టెండర్ వెంట బిఎస్ కంటాక్స్ సర్టిఫికెట్ జతపరుచవలెను,

| క్రమ సంఖ్య | పని పేరు | అంచనా విలువ | ధరావతు సొమ్ము 2% | పూర్తి చేయవలసిన కాలము |
|---|---|---|---|---|
| (1) | హుసేన్‌సాగర్ ట్యాంక్ బండ్ వద్ద టెయిన్ నెం. 5-0 నుండి 7-50 వరకు రిటైనింగ్ వాల్ నిర్మాణం. | 56,200/- | 1405/- | 4 నెలలు |
| (2) | వంజాగుట్టలో వున్న మాంసపు మార్కెట్‌కు ఆదనపు కట్టడములు, మార్పులు. | 27,840/- | 684/- | 3 నెలలు |
| (3) | శాంతినగర్ రోడ్ నెం. 2 లో ఇ.సి. నెం: 525/16 నుండి ఇంటి నెం. 10-2-289 వరకు అస్ఫాల్టు రోడ్ నిర్మాణం. | 19,100/- | 478/- | .. .. |
| (4) | విజయనగర్ కాలనీలో అస్ఫాల్టురోడ్ నిర్మాణం. | 18,000/- | 450/- | .. .. |
| (5) | నాంపల్లి సారైలో లోపల విద్యుత్ ఏర్పాటు. | 15,500/- | 388/- | .. .. |
| (6) | గౌలిపుర గొల్లబక్కనాయి గృహంవద్ద ఆదనపు లోటి దుకాణముల నిర్మాణం. | 5,000/- | 125/- | 2 నెలలు |

(బి. వెంకటరత్నం)

సిటి ఇంజనీర్

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

పశుసంవర్థక శాఖ

## టెండర్ నోటీసు

1966-67 సంవత్సరానికి అనగా టెండరు ఆమోదించిన తేది నుండి 31-3-67 వరకు దిగువ నుదాహరించిన అంశములు మరియు వస్తువుల సరఫరాకు 19-4-66 సా॥ 2-0 గం॥ వరకు అందునట్లు దిగువ నంతకంచేసినవారికే సీల్డుటెండర్లు కోరబడుచున్నవి: టెండర్ ఫారములు ప్రతికి రు. 5-10లు వగలు చెల్లించి పనిరోజులలో ఆఫీసువేళలయందు దిగువ వారి కార్యాలయం నుండి పొందవచ్చును.

టెండర్ చార్జ సమక్షంలో 19-4-66 సా॥ 2-30 కు టెండర్లు తెరవబడును.

| స్టోర్స్ వస్తువులు | అంచనా పరిమాణం |
|---|---|
| (1) గొర్రెలు మరియు మేకలు | 200 |
| (2) గేదెదూడలు | 100 |
| (3) (ఎ) గొడ్డుమాంసం (తెల్ల పశువులది) | 2000 కి॥ గ్రామ్స్ |
| (బి) లివర్ (లైవర్) | 360 కి॥ ,, |
| (సి) గుండె కాయ ( ,, ) | 180 ,, ,, |
| (4) అసర్స్ (పరిశుభ్రము మరియు మేలురకం) | 3000 ,, ,, |
| (5) పాలిష్‌రియ్యం (కొండ) | 1000 ,, ,, |
| (6) ఉలవపొట్టు (శుద్ధ బెంగాల్ గ్రామ్) | 3000 ,, ,, |
| (7) మూనెక్కా (వెరుశనగ) | 6000 ,, ,, |
| (8) బెంగాల్ గ్రామ్ | 8000 ,, ,, |
| (9) గోధుమ | 8000 ,, ,, |
| (10) తౌన్న | 8000 ,, ,, |
| (11) మొక్కజొన్న | 8000 ,, ,, |
| (12) మామూలు ఉప్పు | 2000 ,, ,, |

కోరబడే ఏ వివరములైన ఆఫీసు వేళలలో దిగువ వారి నుండి పొందవచ్చును.

(సం) డిప్యూటీ డైరెక్టర్

వెటరినరీ, బయోలాజికల్ మరియు రిసర్చ్ ఇన్‌స్టిట్యూట్,

హైదరాబాద్- (ఆం. ప్ర.)


జగత్ప్రఖ్యాతినొందిన

శతమూలికాదిలేహ్యము

లోహభస్మ సిందూరము 40రోజులకు రూ19.60

మేహపొడ, సుఖవ్యాధులచేకలుగు బగ్గ మచ్చలు మాన్పి రక్తము శుద్ధిపరచి బలము, సరములపటుత్వము పుష్టికలిగించు నుస్త్రీలబుతుబాధలు నెప్పి, నష్టసంతానము మాన్పి సంతానము కలిగించును.

హన్మాడ గోపాలకృష్ణమూర్తి

మేనేజింగ్ ప్రొప్రయిటర్

శ్రీభుజంగరాడ్వైద్యశాల

తాళ్లరేవు (పోస్టు) తూర్పుగోదావరిజిల్లా.

1-1-1966 నుంచి ధరలు మారినవి

# మనం సరైనమార్గం అనుసరిస్తున్నాము

మూడవపేజీ తరువాయి

అంటూ బెజ్నేవ్ చేసిన ప్రకటన అమెరికావిధానంపట్ల సోవియట్ దేశ వైఖరిని సంగ్రహంగా, తగినంత గట్టిగా వ్యక్తంచేస్తుంది. ఇతర దేశాల ప్రయోజనాలకు సమ్మతాయకంగా అగ్రరాజ్యాలు తమసంబంధాలను రూపొందింతుకొనగలడమనే దృక్పథం అర్థరహితమైనదని బెజ్నేవ్ తోసిపుచ్చారు.

విభిన్న సాంఘిక వ్యవస్థలు గల దేశాలమధ్య శాంతియుత సహజీవన విధానమార్గాన్ని మనం నిరంతరం పట్టు విడుపకుండా అనుసరిస్తున్నాము. కాని పెట్టుబడిదారీ దేశాలలో లేదా వలస దేశాలలో జరిగే అంతర్గతవర్గపోరాట క్రమంలో జాతీయ విముక్తి పోరాట క్రమంలో శాంతియుత సహజీవనం అనేది పుడటానికి వీలులేదు.

అంతర్రాజ్య సంబంధాల విషయములో పెట్టుబడిదారీదేశాలతో శాంతియుత సంబంధాలను కలిగివుండటమే గాక ఆర్థిక, వైజ్ఞానిక, సాంస్కృతిక రంగాలలో సాధ్యమైనంత విస్తృతమైన పరస్పర లాభదాయక సంబంధాలను పెంపొందించుకోవాలని మనం కోరుకున్నాము.

దురాక్రమణదారును అదుపులో పెట్టి కొత్త ప్రపంచయుద్ధాన్ని అరికట్టడం సాధ్యమనే నిశ్చితాభిప్రాయం అలాగేవుంటుంది. అందుకోసం విజ్ఞానికపు పోరాటాలను విస్తృతంచేయడం, శాంతికి శత్రువులైన వారికుతంత్రాల విషయంలో అతిజాగరూకతతో వుండడము అవసరము. శాంతిని విచ్ఛిన్నం చేయడానికి ప్రయత్నిస్తే ప్రతీకారం వెంటనే నిర్దాక్షిణ్యంతో అనుగుణమవుతుందని దురాక్రమణదారులు తెలుసుకోవాలి.

సప్తవర్ష ప్రణాళిక ఫలితాలను గురించి, కొత్త పంచవర్ష ప్రణాళిక ముసాయిదా సూచనల గురించిన వివరాలను తరువాతి వక్త అయిన ప్రధాని అలెక్సీకోసిగిన్‌కు వదిలిపెట్టి బెజ్నేవ్ పంచవర్ష ప్రణాళిక సఫలాలన్నిటిని గురించి మాట్లాడేరు. ఈ ప్రణాళికనను పరిశీలించి పరిశీలనలు, వ్యవసాయము మూడవ భాగాన అభివృద్ధిలోనికి, తత్ఫలితముగా జీవన ప్రమాణాలు బాగా పెరుగుతాయి. అవిధంగా మన సోవియటు ప్రజల భౌతిక సాంస్కృతిక అవసరాలు తప్పక్కువగా సంతృప్తి పరచవీలుకలిగిస్తుంది. ప్రణాళిక, ఈ సాధనకు ఎక్కువగా భౌతిక వనరులను కేటాయించడం శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం, సాహిత్యం కళల వికాసానికి లాభ శక్తితనులోపడుతుంది.

మాము ఇటీవల తీసుకున్న ఆర్థిక చర్యలు సామ్యవాదం నుండి పెడమార్గంపట్టడమేనని భ్రమపడుతున్న వారిని హెచ్చరిస్తూ బెజ్నేవ్, తమ దేశంలో ఉత్పత్తి సాధనాలపై పారయాజమాన్యం అచంచలమైన పునాదిగావుంటూ వచ్చిందనీ, ఉంటూందనీ చెప్పారు. ఆర్థికాభివృద్ధి విషయంలో ప్లానింగుసూత్రాలను భద్రముగా నిలబెట్టడమేగాక వాటిని మరింతనిర్దిష్టం చేస్తాము కూడాను, అన్నారాయన. సామ్యవాదం ఎటువంటి సాంఘిక వ్యవస్థ అంటే ప్రభుయొక్క గణాలనుబట్టి ప్రతివల మివ్వడమనే సూత్రం. ఆర్థికప్రోత్సహమూ ఇచ్చిన ప్రోత్సాహాలూ దేశఆర్థిక అభివృద్ధిలో లభిస్తాయి. రాజకీయ ప్రజలు పాల్గొనేటట్టు చేయడమూ ఇదే విధానంలో యిమిడి వున్నాయి" అన్నారు బెజ్నేవ్.

ఆయన ప్రసంగంలో జాతీయాదాయము, పారిశ్రామికోత్పత్తి, వ్యవసాయోత్పత్తి, నివాసగృహాలు, పాఠశాలల, ఆస్పత్రుల, ఆరోగ్యపదవాల, శాంతి గృహాల నిర్మాణమూ, వీటి శీఘ్ర వృద్ధి గురించి, వృద్ధాప్యపెన్షనులు పెరుగుచలగుటంచి సంతోషదాయకమైన సంఖ్యావివరాలు ఉన్నాయి.

రామిక ప్రజల ఆదాయాలను పెంపొందించడంలో వేతనాలు జీతనాలను పెంచడం ప్రధానాంశంగా వుంటాయి. ఈ పంచవర్ష ప్రణాళికా దశలో మరొక ప్రధానవస్తువు. అమలు అరుగుతుంది. అంటే సమష్టి వ్యవసాయదారుల కృషికి, వెలవేలా గ్యారంటీగా కనీసధరలు చెల్లించే పద్ధతి ప్రవేశపెట్టబడుతుంది. ఈ చర్యకు గొప్ప రాజకీయ, ఆర్థిక ప్రాముఖ్య మున్నదంటే అతిశయోక్తి కాదు. వారానికి రెండురోజుల పెంపుతో ఆయిదురోజులు మాత్రమే పనిచేసేపద్ధతి సరొక ఘన విజయమవుతుంది. ఈపద్ధతి యిప్పటికే కొన్ని పారిశ్రామికసంస్థలలో ప్రయోగార్థం ప్రవేశపెట్టబడింది. తత్ఫలితంగా ఉత్పత్తి బాగాఎక్కువైంది పరిశ్రమికి ఎల్లలు పెంపకానికీ, పనిచేస్తూనే చదువుకోడానికీ, పారిశ్రామిక ప్రజల సాంస్కృతికి, సాంకేతిక ప్రమాణాలను పెంపొందించడానికీ విస్తృతమైన అవకాశాలు కనిపించాయి.

లియోనిడ్ బెజ్నేవ్ తన ప్రసంగం తుదిభాగంలో పార్టీ సిద్ధాంత, నిర్మాణ కృషిని మరింత పెంపొందించే కర్తవ్యాన్నిగురించి విశదీకరించారు. పార్టీ నిబంధనలలో కొన్నిమార్పులు చూడించటం జరిగింది. పార్టీ సభ్యులు నైతిక సైద్ధాంతిక నైర్మల్యాన్ని నిత్యంకాపాడడమూ, ప్రజాస్వామ్యాన్ని విస్తృతపరచడం, పార్టీ సంస్థలన్నిటిలోనైతవ్యయకమైన క్రమశిక్షణను పటిష్ఠంచేయడం, విమర్శ, ఆత్మవిమర్శలను పెంపొందించడం, మొత్తం పార్టీ యంత్రాంగమంతటి వలని నిర్దిష్టం చేయడం-వీటిలోనమై యీమార్పులు ముఖ్యముగా వుద్దేశించబడ్డాయి.

సోవియట్ పరిపాలనయొక్క వజ్రోత్సవ వార్షికోత్సవం (1967నవంబరులో), లెనిన్ శతజయంతి (1970 ఏప్రిల్ లో) దగ్గరపడుతున్నాయి కాబట్టి సోవియటు కమ్యూనిస్టులు, సమస్త ప్రజలూ తాము వయంచిన మార్గాన్ని వెనక్కి తిరిగి చూసుకుని తమకృషిని సింహావలోకనం చేసుకుంటారు. తమవ్యక్తతను సంఘీభావాన్ని విజయంలో అచంచలవిశ్వాసాన్ని ప్రదర్శిస్తారు.



## — ( మాసిసమాప్రతినిధి ) —

## నగరంలో సోవియట్ చలన చిత్రోత్సవం

రెండేళ్ల తర్వాతవస్తోన్న హైదరాబాద్‌లో సోవియటు చలన చిత్రోత్సవము మొదలైంది. నిన్న సాయంత్రం కమల్ టాకీస్‌లో ఈ చలన చిత్రోత్సవానికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఎ. సత్యంతానపి ప్రారంభోత్సవము జరిపారు. పాండిచేరిలో సినిమా కళకున్న ప్రాధాన్యాన్ని పేర్కొని ఆయన ఈ కళద్వారా ఉత్తమ విలువల్ని సాధించేదుకు రాష్ట్ర ప్రభుత్వము కృషిహిస్తున్న చలనచిత్ర బహుమతి ప్రదాన పథకాన్ని ప్రస్తావించారు.

సోవియటు ప్రతినిధివర్గ నాయకుడుగావచ్చిన ఆలెక్సీ కిర్లిన్ రష్యాలో చలనచిత్రకళ కృషిహిస్తున్న ప్రయోజనాత్మక పాత్రతల్ని వివరించాడు. చలన చిత్రాలకు విద్య వైజ్ఞానిక ప్రబోధకళకి ఉన్నదనీ సాంఘిక చైతన్యానికి ఈ పరిశ్రమ ఎంతో తోడ్పడగలదనీ ఆయన పేర్కొని ప్రస్తుతము రష్యాలో చలనచిత్ర పరిశ్రమ వివరాలను ప్రస్తావించారు. ప్రతినిధివర్గసభ్యులుగావచ్చిన నటి స్వెత్లానా స్వెత్లిచానయా, దర్శకుడు అలెగ్జాండర్ కౌలు కూడా ధన్యవాదాలర్పించారు. రాష్ట్ర సమాచారశాఖ ఆధ్వర్యాన ఏప్రిల్ 7 వరకూ ఈ చలనచిత్రోత్సవము నడుస్తుంది. సోవియటు ప్రతినిధివర్గ సభ్యులకు నిర్మల్ చిత్రకళా ఫలశాలు బహూకరింపబడ్డాయి.

పిమ్మట "కామ్రేడ్ ఒప్పందం" అనే డాక్యుమెంటరీ, 'సైనికునితండ్రి' అనే యుద్ధ వాతావరణపు సెంటిమెంటల్ చిత్రములతో నగరంలో సోవియటు చలన చిత్రోత్సవ ప్రదర్శనము ప్రారంభమైంది. ప్రతిరోజూ ఒకొక్క షార్టు, ఒక పూర్తినిడివి చిత్రం ప్రదర్శిస్తారు. నిన్న ప్రదర్శించిన చిత్రము, "రాకెట్లు ప్రయోగించరాదు" అన్న చిత్రమూ యుద్ధ కథా ప్రధానమైన చిత్రాలు. 'దివుమన్ విత్ ఎయొలెట్స్', "దిటు" అన్న చిత్రాలు సాంఘిక చిత్రాలు. "హిజ్ సాన్ మిస్టర్ సాన్" అన్న చిత్రం హాస్యచిత్రము. "మొరోజోక్" అన్నది దేవతాపాత్రతోకూడిన ఫెయిరీకథ.

## సైనికుని తండ్రి

ప్రతిదేశము మూస్కో చలన చిత్రోత్సవములో ప్రశంసలందుకున్న 'సైనికునితండ్రి' చిత్రంలో సైన్యములో ఉన్న తన కుమారుడ్ని చూసివెళ్లడానికి దృఢ నిశ్చయంతో అయలు దేశపు ముసలితండ్రి రకరకాల తన దేశభక్తిని కనబరుచుకుంటూ యుద్ధరంగములో సైనికాధికారుల విశ్వాసాన్ని సహాయాన్నిపొంది సైన్యంలో కలిసిపోయి పనిచేసి ఆఖరు క్షణంలో తన కుమారుని మృతి తెలుసుకున్నారు. మాతృమే తన చేతులతో లాలించగలుగుతాడు. ఒక సాధారణ పౌరుని యుద్ధ రంగములోకి ప్రవేశించనిచ్చేటంత 'ఇన్ ఫార్మల్'గా సైన్యం వ్యవహరిస్తుందా అనే అవాస్తవ ప్రాతిపదికను గురించి ఊహించడంమానివేస్తే తప్పు ఈచిత్రానికి కథ సాగదు. ఉత్తమ నటుడుగా బహుమతి పొందిన సెర్గోఖరియాజే చక్కని హావభావాలు ప్రదర్శించాడు. బహుస్వల్పమైన పొడిమాటలతో స్క్రిప్టుకయారయింది. వ్యవసాయాన్ని దూరుకుపోయే కరుణాపిల సంఘటనలు బలం తక్కువగానూ కొడుకుకు చూడాలన్న తండ్రి పట్టుదల నెరవేరిమోట్ ఎక్కువగానూఉన్న చిత్రమిది. ఏమైనా ఉత్సవం మొదటి రోజున ఆశించినంత సంతృప్తిని ఈ చిత్రము ఇవ్వజాలకపోయింది.

## "ఆస్తిపరులు" ప్రగతి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ స్వర్ణనంది బహుమతి ఫిలిం ఫేర్ ప్రాంతీయచిత్రాల ఉత్తమ బహుమతిపొందిన 'ఆస్తిపరులు' నిర్మాణ సంస్థ జగపతిపిక్చర్స్ వారు ఇప్పుడు నిర్మిస్తున్న "ఆస్తిపరులు" చిత్రం రెండోషెడ్యూలు మార్చి 31తో ముగిసింది. "అంతస్తులు" చిత్రం శేషప్రభుత్వం పోటీకి కూడా పంపబడింది. ఆ పోటీకి కూడా తెలుగు చిత్రాలు పంపబడినట్లు తెలుస్తున్నది.

జగపతి నిర్మాత శ్రీ వి. రామారెడ్డి ప్రసాద్ మార్చి 31సాయంత్రము శ్రీ సారథిస్టుడియోస్ కార్మికులందరికీ ఒక జత వస్త్రాలు బహూకరించారు. వచ్చేనెలలో ఉదకమండలంలో కొపాటల చిత్రీకరణసాగింది ఈ యూనిట్ మళ్ళీ మే 20 నుండి 31 వరకూ ఇన్‌డోర్ షూటింగ్ సాగిస్తుంది. మే నెలాఖరుకు చిత్రము పూర్తి అవుతుంది. జగపతియూనిట్ మార్చి 31సాయంత్రమే స్థానికపత్రికా ప్రతినిధులకు కూడా అల్పాహారవిందు చేశారు. శ్రీయుతులు నాగేశ్వరరావు జగ్గయ్య, సూర్యకాంతం, రేలంగి, జి వరలక్ష్మి ముగ్గురువారు పాల్గొన్నారు. దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు ధన్యవాదాలు తెలిపారు. వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. నాగేశ్వరరావు జగపతియూనిట్‌ను అభినందించారు.

## ఏప్రిల్‌లో "నవరాత్రి"

తమిళంలో శ్రీ వాగరాజన్ రచించిన కథను తెలుగులోసమర్పిస్తున్న విజయచాముండేశ్వరీవారి పి పి సమర్పించు "నవరాత్రి" చిత్రము రికార్డింగ్ పూర్తయి సెన్సార్స్ కూడా ముగిసింది ఏప్రిల్ శివవారంలో విడుదలఅవుతుందని తెలుస్తున్నది. కరుణరసం ప్రధానమైన అంతర్వాహినిగా నవరసాల్ని పోషించే నవవిధ పాత్రలను ఇందులో శ్రీ నాగేశ్వరరావు పోషించారు. ఈ పాత్రిపోషణ తనకు ఎంతో సంతృప్తినిచ్చిందనీ పటనకు అవకాశమున్న మంచి కొత్త తరహా కథ ఈచిత్రంతో తెలుగువారికి అందుతుందనీ ఆయన అన్నారు. సావిత్రి ఇందులో కథానాయకి పాత్ర పోషించింది.

ఈచిత్రంలో నవరసాలూ పోషిస్తూ అనుపాటలున్నాయి. సంగీతం శ్రీ టి. చలపతిరావు కూర్చారు. దసరా వేడుకల్లో బొమ్మల కొలువు సెట్ మీద సావిత్రి మరికొందరితో చిత్రించిన కథాసూత్రగీతం (దాశరథి) ఒకటి-సావిత్రి జేవి పద్మనీలతో చిత్రీకరించిన జోలపాట "ఎధచ్చెవా" (దాశరథి) మరోగీతం; నాగేశ్వరరావు శ్రీగురు బోధనా నటించి పాడిన "నిపాలేనాడు" (దాశరథి) గీతం మూడోది రైతుగా నటిస్తూ పొలం పనుల్లో సావిత్రితో నాగేశ్వరరావు పాడిన "మా పల్లో"(కొసరాజు)పాట మరోటి, పిచ్చానువ్రతిలో పాట శ్రీశ్రీ వ్రాశారు. ఇందులో కూచిపూడి భాగవతపాటను కొసరాజు రచించారు ఈచిత్రములో నృత్యాలు పసుమర్తి. మాతన యువదర్శకుడు శ్రీ జాతివేరి రామారావు ఈచిత్రానికి తొలిసారి దర్శకత్వం వహించారు. రచన శ్రీ ముళ్ళపూడి వెంకటరమణ.

## వైరైటీ "రహస్యం"

బలిజా శివజ్యోతి వారి రంగుల "రహస్యం" వైరైటీచిత్రం షూటింగు మళ్ళీ ఈవారములో ప్రారంభమైంది- పెద్ద ఇంద్రభవనం సెట్టును శ్రీ టి. వి. యస్. శర్మ కనువిందుగా రచించారు ఈ సెట్టులో విషయము లోల్యానికి మోక్షకా మనికుగల భేద నర్తకీమణుల నృత్య



ప్రఖ్యాతసోవియట్ నటీమణి స్వెత్లానా స్వెత్లిచ్నయా, సినిమానటుడు విదార్థినిగా ఉటూనే "ఆకాశ విశేషలు" అనే చిత్రంలో 1948 లో పైలట్ భార్యయినైనా కొత్తవారా ఆమె నటించి తొలిసారి అందరిదృష్టి వాకర్షించింది. ఈమె నటించిన "పూదాపూలు ధరించినస్త్రీ" అనేచిత్రం ఇప్పుడు ఉత్సవంలో ప్రదర్శిస్తున్నారు.

దేవతా కథలను చలన చిత్రాలుగా నిర్మించడంలో పేరుగాంచిన డాక్టర్ అలెగ్జాండర్ రా, 1988లో ఆయన "గాలిశెరటం" అనేతన తొలిచిత్రాన్ని, 1989 లో "అద్భుతమైన అమ్మాయి కాలినా" అనే చిత్రాన్ని నిర్మించారు. ఈ రెండో చిత్రానికి ప్రభుత్వ బహుమతి లభించింది

సోవియట్ చలనచిత్రోత్సవాలకు సోవియట్ ప్రతినిధివర్గంనాయకుడుగా వచ్చిన అలెక్సీ కిర్లిన్. ఈయన సినిమా రంగంలోకి 1988 లో ప్రవేశించారు. దుర్పున్, దూరాన ఉన్న పెళ్ళికూతురు అనే చిత్రాలకుగాను రెండుసార్లు ప్రభుత్వ బహుమతి పొందారు. ఆయనకు సోవియట్ ప్రజాకళాకారుడు అనే అత్యున్నత బిరుదు కూడా ఇవ్వబడింది.

విజ్ పిక్చర్స్ వారు నిర్మించిన భారీ రంగుల చిత్రంలో కథానాయకుడు రాజేంద్రకుమార్.

## ప్లానింగుపై ఆధారపడిన ఆర్థిక విధానమే సోవియట్ వ్యవస్థ

సోవియటు దేశములో లక్షలాది ఫ్యాక్టరీలు, మిల్లులు, గనులు, నిర్మాణపు ప్రాజెక్టులతో, సమిష్టి వ్యవసాయ క్షేత్రాలు, ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలతో, వ్యాపార ప్రజాసేవా వ్యవస్థలతో కూడిన యావత్తు జాతీయార్థిక రంగము ప్రభుత్వపు ఒకేఒక ప్లానింగుమీద ఆధారపడి పనిచేస్తుంటాయి. జాతీయ ప్రాతిపదికమీద ప్లానింగుచేయడం సోషలిస్టు ఆర్థిక వ్యవస్థయొక్క విశిష్ట లక్షణం, దీనిక్రింద జాతీయ సంపద యేకైక అధిపతి, ప్రజానీకం చేతుల్లో వుంచబడుతుంది.

సోవియటు దేశానికి దీర్ఘకాలపు ప్లానులూ, కొద్దికాలపు ప్లానులు కూడా వుంటాయి. గత సంవత్సరం పూర్తి గావింపబడిన సప్తవర్ష ప్రణాళిక, పార్టీ మహాసభ యిప్పుడు ఆమోదింపనున్న కొత్త పంచవర్ష ప్రణాళిక దీర్ఘకాల ప్రణాళికలు దీర్ఘకాలిక ప్రణాళిక పాతిపదిక మీద తయారుచేయబడే సంవత్సరపు ప్రణాళికలూ, అంతకంటే తక్కువకాలపు ప్రణాళికలూ కొద్ది కాలపు ప్రణాళికలు.

### అనుసరమైన అభివృద్ధి

ప్రతి యంత్రాగారంలోనూ దాని నిర్వాహకులు కార్మికులతో కలసి ముందుగా పూర్తి సంవత్సరం కోసం ప్లానును తయారుచేస్తారు. ఇందుకు సంబంధించిన సమాచారాన్నంతా సేకరించే యూనియన్ రిపబ్లిక్‌ల ప్లానింగ్ కమిటీలకు తమకుగల అవకాశాలను గురించి తెలియజేస్తారు. సోవియటు దేశంలోని 15 రిపబ్లిక్‌ల ప్లానింగ్ కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రధాన జాతీయ ప్లానింగు సంస్థ అయిన సోవియటు ప్రభుత్వ ప్లానింగు కమిటీకి పంపుతాయి. ఆ సంస్థ మొత్తం దేశానికి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాముసాయిదాని రూపొందిస్తుంది. సహజంగానే యీ కార్యక్రమం మొత్తంగా దేశ ప్రయోజనాలను వేరు వేరు రిపబ్లికల ప్రయోజనాలను, ప్రతి అర్థిక శాఖను గమనికలోకి తీసుకుంటుంది. ఈ విధంగా అది దేశ జాతీయార్థిక రంగం సమరసాభివృద్ధికి దోహదం చేస్తుంది.

ప్రతి సంవత్సరపు ప్లానును సోవియటు పార్లమెంటు ఆమోదించవలసిన యుంటుంది. అప్పుడే అది శాసనం అవుతుంది, దాని ప్రాతిపదికమీద ప్రతి యూనియను రిపబ్లికు తన ప్లానును తయారుచేసుకొంటుంది, దీని తర్వాత యంత్రాగాలకు ప్రభుత్వంనుండి నిర్దిష్టమైన సూచనలు వస్తాయి. వాటిననుసరించి అది ముందుగా సంవత్సరానికి పథకాన్ని స్థిరీకరించుకొంటాయి. సోవియటు ప్లానింగు విధానం యీ విధంగా పనిచేస్తుంది.

### నిరంతరాభివృద్ధి

మా ప్లానింగు పద్ధతి స్థబ్దతతో కూడినదిగాదు. అది నిరంతరం అభివృద్ధి చేయబడుతున్నది. ఉదాహరణకు, సోవియటుదేశ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ 1965 ప్రిలరీ సమావేశం ప్లానింగు రంగంలో రిపబ్లికుల హక్కులను విస్తృతంచేసింది యంత్రాగారాలకు యెక్కువ స్వాతంత్ర్యాన్ని యిచ్చింది. అయినప్పటికీ ప్లానింగుయొక్క ముఖ్య సూత్రాలు అనుల్లంఘనీయమైనవి.

ఆర్థిక ప్లానింగు మాకు చేకూర్చుతున్న దేమిటి? మొదటి విషయం, అది ఉత్పాదక శక్తులను యావన్మంది ప్రజల ప్రయోజనాలకు అనుగుణంగా అభివృద్ధిచేసు "నగలిగేందుకు వీలు కల్పిస్తుంది, పెట్టుబడిదారీ విధానం ఉత్పత్తిలో అరాచకం, ఆర్థిక సంక్షోభాలు, నిరుద్యోగంలాంటి అనర్థాలను నిర్మూలించడానికి ప్లానింగు మాకు తోడ్పడింది.

సోవియటు దేశ ఆర్థికాభివృద్ధి వేగంగా పెరుగుతున్నది. అది మాకు మా దేశాన్ని 50 సంవత్సరాల కాలంలో బాగా అభివృద్ధిపొందిన విజ్ఞాన శాస్త్రం, సంస్కృతులతో కూడిన శక్తివంతమైన పారిశ్రామిక దేశంగా రూపొందించుకోడానికి వహాయపడింది. ఈ కాలంలో ప్రజల జీవన ప్రమాణాలు 6-7 రెట్లు పెరిగాయి. అందుకే మేము సోషలిజం కలుగజేసే లాభాల్లో ఆర్థిక ప్లానింగు ఒకటని అంటాము.

## బి. తర్సోవ్

తెలియజేస్తాయి. సోవియటు దేశంలోని 15 రిపబ్లికల ప్లానింగ్ కమిటీలు తమ ప్రతిపాదనలను ప్రధాన జాతీయ ప్లానింగు సంస్థ అయిన సోవియటు ప్రభుత్వ ప్లానింగు కమిటీకి పంపుతాయి. ఆ సంస్థ మొత్తం దేశానికి ఆర్థికాభివృద్ధి కార్యక్రమాముసాయిదాని రూపొందిస్తుంది. సహజంగానే యీ కార్యక్రమం మొత్తంగా దేశ ప్రయోజనాలను వేరు వేరు రిపబ్లికల ప్రయోజనాలను, ప్రతి అర్థిక శాఖను గమనికలోకి తీసుకుంటుంది. ఈ విధంగా అది దేశ జాతీయార్థిక రంగం సమరసాభివృద్ధికి దోహదం చేస్తుంది.

ప్రతి సంవత్సరపు ప్లానును సోవియటు పార్లమెంటు ఆమోదించవలసిన యుంటుంది. అప్పుడే అది శాసనం అవుతుంది, దాని ప్రాతిపదికమీద ప్రతి యూనియను రిపబ్లికు తన ప్లానును తయారుచేసుకొంటుంది, దీని తర్వాత యంత్రాగారాలకు ప్రభుత్వంనుండి నిర్దిష్టమైన ఘట్టంద్వారా దర్శకుడు శ్రీ వేదాంతం రాఘవయ్య చిత్రీకరిస్తారు. ఇందులో ప్రధానపాత్ర పోషిస్తున్న నాగేశ్వరరావు 11రకాలవ్యక్తుల పాత్రలుగా టించి వైరైటీ అందిస్తారు. తుదిద్దుల్ని పొంది వాటి ద్వారా రాజకీయాన్ని ఆడా ప్రదర్శిస్తూ మోక్షం పొందదలిచే మానవ తంతత్వేత్తలమీద మంచిమనసు ఆదర్శ ప్రవర్తన పొందే విజయం "రహస్యం" చిత్రములో పండితపామర జన రంజకముగా చిత్రీకరించబడుతున్నట్లు తెలుస్తున్నది భారీబడ్జెట్ చిత్రంగా రహస్యం నిర్మిస్తున్న శ్రీ ఏ శంకరరెడ్డి బహుకృతయ ప్రయాసలకోర్చి ఉత్తమ స్థాయిలో చిత్రం అందించడానికి పూనుకుంటున్నారు- కెమెరా పి-ఎల్ రాయ్ సంభాషణలు: బి రోజాదేవి, కృష్ణకుమారి, జి వరలక్ష్మి, సూర్యకాంతం, నాగేశ్వరరావు, గుమ్మడి, ఎస్ వి రంగారావు, శాంతారావు, రాజనాల, పద్మశ్రీ భాగయ్య, రేలంగి, సి. హెచ్- నారాయణరావు, కృష్ణమూర్తి, లింగమూర్తి మున్నగువారు.

## మేఘమల్లార్

విజ్ పిక్చర్స్ వారి "మూరత్" చిత్రం బాక్సాఫీసు ప్రధాన ముఖ సరాకర్షణలతో కళాత్మకంగా నిర్మించిన శ్రీ జాతివేరి ప్రకాశ రావు ఇప్పుడు శ్రీ భారత్ భూషణ్ నిర్మించే మేఘమల్లార్ చిత్రానికి దర్శకత్వం కహిస్తున్నారు. ఇటీవలనే బొంబాయిలో ఈ చిత్రం ముహూర్తోత్సవం జరిగింది. యీ సందర్భముగా బిన్నిల్లా భాషా మహానాయి కచేరి జరిగింది. సంగీత నృత్యకళ యమయిన ఈ చిత్రానికి శంకర్ జైకిషన్ బాణీలు కూర్చారు, భారత్ భూషణ్ వైజయంతిమాల, డాక్టర్ కాటి, బేబీఫరీదా, తన్వీర్ ఖర్, శక్తి సామంత హాజరయినారు. ప్రధాన భూమికల్ని ఉన్నారు.

భారత్ భూషణ్, వైజయంతి మాల పోషిస్తారు.

## గోరి

పట్టణవాసపు మేకప్ రొమాన్సులు యెక్కువయిపోతున్న చిత్రీకరణములో పల్లెటట్టుల కృత్రిమత్వాన్ని నడుగా అందించ నిశాలల్ మన్ చిత్రాబారు తలపెట్టారు. పల్లెసీమగా ప్రాధాన్యంగల "గోరి" చిత్రానికి ఈమధ్య ముహూర్తోత్సవం జరిగింది శ్రీ పి రామచంద్ర సంగీతం కూర్చిన చిత్రమిది. నిర్మాత శ్రీ విశ్వనాథ్, దర్శకుడు శ్రీ ఆర్. కాకి, కెమెరా రాజీపోస్సిల్, నటీనటులు: జితేంద్ర, దిలీప్ రాజ్ జేజాలోన్, భగవాన్, కెయన్-సింగు, మనోమోహన్ కృష్ణ, మోహన్ చోటి, రంజిత్ కుమార్, నిన్నా

## "సుమతి" ముహూర్తోత్సవం

సిన్నిబదర్స్ వారు తమ 'సతీసక్కుబాయి' చిత్రం విజయానంతరం శ్రీ వేదాంతం రాఘవయ్య దర్శకత్వాన "సుమతి" సతీత్వకథను చిత్రీకరించడం ప్రారంభించారు. మార్చి 28న మద్రాసు విజ్ స్టుడియోస్ లో ముహూర్తోత్సవం జరిగింది వాడి ఫిలింస్ అధినేత శ్రీ వైకుంఠేశ్వరరావు స్విచాన్ చేశారు దర్శకుడు శ్రీ రాఘవయ్య క్లాప్ కొట్టారు యీ చిత్రానికి రచయిత శ్రీ సముద్రాల రాఘవాచార్య. సుమతి పాత్రధారిణిగా శ్రీమతి అంజలీదేవి. సుమతి అత్తగా పుష్పవల్లి తొలి దృశ్యాల్లో పాల్గొన్నారు. ఒకపూజపాట చిత్రీకరించబడింది. సంగీతం శ్రీ అదినారాయణరావు నిర్వహిస్తున్నారు. యస్. వి రంగారావు, గుమ్మడి, రేలంగి, హరనాథ్, సత్యనారాయణ, సూర్యకాంతం, గిరిజ కూడా తారాగణంలో ఉన్నారు.

## హిందీలో "అన్నై"

38 మార్చి నుంచి బొంబాయిలో ఒలింపిక్ పిక్చర్స్‌వారి షూటింగ్ కార్యక్రమం సాగింది చిత్రానికి దర్శకుడు శ్రీప్రత్యగాత్మ, నిర్మాతలు శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, కిట్టూరు తమిళంలో విజయవంతమైన "అన్నై" చిత్రాధారంతో నిర్మించబడుతున్న ఈహిందీ చిత్రంలో నూతన్, రహమాన్, లతానిస్తా లలితాపావర్‌లు ప్రముఖ భూమికలు నిర్వహిస్తున్నారు. ఛాయా: వి.కె మూర్తి, కళ: కృష్ణారావు, సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్, మాటలు: ఇందర్‌రాజ్ ఆనంద్.

--

## వైమానిక దళ దినోత్సవం

రక్షణమంత్రి సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 8

భారత వైమానిక దళ దినోత్సవ సందర్భంలో రక్షణమంత్రి శ్రీ వై. బి. చవ్యవన్ ఏప్రిల్ 1వ తేదీన ఇచ్చిన సందేశం:

"వైమానిక దళం యొక్క శౌర్యతలు కడు గుర్తుకరమైనవి. ఆకాశరంగములో రక్షణ ఇస్తూ వైమానిక దళంలకు సిద్ధమవుతున్నాయి. అంతేకాదు హిమాలయ ప్రాంతాలలోని మన ఆకాశంలకు అవసరమైన్నప్పుడు సహాయపడడానికి మన చోదకులు. వైమానికులు ప్రదర్శించిన శక్తి సామర్థ్యాలు ఎట్టి మహత్తర బాధ్యతలనైనా వారు శక్తిమంతంగా నిర్వహించగలరని ముందు పర్యాయి."

## ప్యార్ కియేజా

కాదలిక్కై వేరమిల్లయిగా తమిళంలోను "ప్రేమించాడుగా" తెలుగులోను ప్రజాదరణపొందిన చిత్రాన్ని దర్శక నిర్మాత శ్రీధర్ హిందీలో "ప్యార్ కియేజా" అనే పేరుతో నిర్మిస్తున్నాడు. తమిళచిత్రం బొటుడోర్ దృశ్య చిత్రీకరణ జరిగిన "అలియార్ డాల్" ప్రాంతంలోనే హిందీ చిత్రం బొట్‌డోర్ దృశ్యచిత్రీకరణ జరుగుతున్నది. ఈచిత్రంలో కథానాయకగా తమిళ, తెలుగు చిత్రాలలో నటించిన రాజశ్రీనే ఎన్నుకొన్నారు. తదితర భూమికల్లో శశికపూర్, శశికుమార్, కల్పన మహమూద్, ముమ్తాజ్, ఓంప్రకాష్‌లు ఎర్రిక్కైవారు సంగీతం, లక్ష్మీకాంత్ ప్యారేలాల్. మాటలు, పాటలు రాజేందర్‌కృష్ణ. ఈస్ట్‌మన్‌కలర్‌లో బాలకృష్ణ ఫొటోగ్రాఫ్ చేస్తున్న ఈ చిత్రానికి నిర్మాత, దర్శకుడు శ్రీధర్. ఈచిత్రం ఏప్రిల్ 80న ఉత్తరాదిలో విడుదలకాగలదని భావించబడుతున్నది.

## బాంగ్‌కాక్‌లో అంతర్జాతీయ వ్యాపారోత్సవం

బొంబాయి, ఏప్రిల్ 2

బాంగ్‌కాక్‌లో అంతర్జాతీయ వ్యాపారోత్సవం యీ యేడాది నవంబరు 17వతేదీనుంచి డిసెంబరు 10 వతేదీవరకూ జరుగుతుంది. ఐక్యరాజ్యసమితికి చెందిన ఆసియా దూరప్రాచ్య ఆర్థికసంఘం సహకారంతో థాయిలాండ్ ప్రభుత్వం యీ ఉత్సవాన్ని ఏర్పాటుచేస్తోంది. ఆసియా ఖండంలో యిట్టి ఉత్సవం జరగడం యిదే ప్రథమం. ఆసియా దేశాల మధ్య, ఆసియా దేశాలకూ తక్కిన ప్రపంచ దేశాలకూ మధ్య వ్యాపారాన్ని ప్రోత్సహించి ఆసియాదేశాలలో విదేశపెట్టుబడులను పెంపొందించడమే యీ ఉత్సవం లక్ష్యం.

ఇంతవరకూ 40 దేశాం ప్రభుత్వాలూ, దాదాపు మూడు వేల ప్రైవేటు వ్యాపార సంస్థలూ యీ ఉత్సవంలో పాల్గొనేందుకు అంగీకరించాయి. వాటిలో ఆసియా, దూరప్రాచ్యదేశాల ఆర్థిక సంఘంలో సభ్యత్వంగల దేశాలేగాక ఐరోపా, అమెరికా, ఆఫ్రికా ఖండాలకు చెందిన దేశాలుగూడా వున్నాయి.

ఇరవై నాలుగు రోజులపాటు జరిగే యీఉత్సవంలో ఆయాదేశాలు తమ జాతీయ దినోత్సవాలు జరుపుకుంటాయి.

---

ఢిల్ల

## సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 23 వ కాంగ్రెసు ప్రత్యేకానుబంధం

# భవిష్యత్ అభివృద్ధిని నిర్ణయించే పథకం

1966 - 70 సంవత్సరాల మధ్య సోవియట్ దేశ జాతీయ ఆర్థిక అభివృద్ధికి తయారు చేయబడిన పథకంపై మార్చి 29 వ తేదీన ప్రారంభము కాలోయే సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ 23 వ మహాసభ ఆదేశాల ముసాయిదా పై దేశమంతటా విరివిగా చర్చలు సాగుతున్నాయి.

ఈనాడు, యావత్తు సోవియట్ ప్రజల, యావత్తు ప్రపంచపు దృష్టి ఆ ప్రతుల మీదనే వుంది అది నూతనమే కూడ ఆ ఆదేశాలు, సోవియట్ దేశపు ఆర్థిక అభివృద్ధియొక్క ప్రధాన ధోరణులను, పద్ధతులను, ఆశయాలను నిర్ణయిస్తాయి. ప్రణాళికాబద్ధమయిన సోషలిస్టు వ్యవస్థలో అవే ప్రతి విషయాన్ని నిర్ణయిస్తాయి దేశములో ప్రతి పౌరుడికీ గల అవకాశాల నందీయాలకే ప్రవచ ప్రజల భవిష్యత్తును నిర్ణయించే సోవియట్ విదేశాంగ విధానం వరకూ అన్ని విషయాలనూ ఆ ఆదేశాలు నిర్ణయిస్తాయి.

ఆ ఆదేశాలు జీవితంపట్ల పూర్తిగా వాస్తవికమైన, శాస్త్రీయమైన దృక్పథంతో నిండి వున్నాయి. గతములో సాధించిన విజయాలను, చేసిన పొరపాట్లను, ఎదుర్కొన్న కష్టాలను, ఇప్పుడు మన ముందున్న నిజమైన అవకాశాలను నిజాయితీగా మదింపు చేసుకుని దాని ప్రాతిపదికపై భవిష్యత్తుకు పథకం నిర్మింపబడుతోంది.

గత సంవత్సరంలో పూర్తియైన పన్నెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో సోవియట్ దేశపు జాతీయ ఆదాయం 50 శాతం పెరిగింది పారిశ్రామిక ఉత్పత్తి 80 శాతం పెరగాలని పెట్టుకున్న లక్ష్యాన్ని మించి 4 శాతం పెరిగింది. అంటే 84 శాతం పెరిగింది. ఈనాడు రోదసీ పరిశోధనలోనూ, అణుభౌతిక శాస్త్రములోనూ, గణిత శాస్త్రములోనూ ఎలక్ట్రానిక్స్, రేడియో ఇంజనీరింగు, రాకెట్లు, విమాన నిర్మాణం మొదలయిన రంగాలలో సోవియట్ యూనియన్ దే అగ్రస్థానం. పన్నెండవ ప్రణాళిక కాలం అన్ని సంవత్సరాలకంటే అంతరపంచవర్షంలో వ్యవసాయ ఉత్పత్తి ఎక్కువ అయింది. 1934 లో వాణిజ్య పరంగా బాగా లేకపోవటంవల్ల ధాన్యంపట్ల తగ్గింది. జాతీయ ఆదాయం మొత్తం మీద పెరిగినందువల్ల పౌరుల నిజాదాయాలు పెరిగాయి. ఉదాహరణకు తక్కువ ప్రమాణాలను ఇంకా ఎక్కువ చిల్లర సరకుల అమ్మకం 61 శాతము పెరిగింది సోవియట్ ప్రజల ఇతర జీవన ప్రమాణాలు ఇంకా ఉన్నత స్థాయిని చేరుకున్నాయి. దేశపు రక్షణ శక్తి ఇంకా ఎక్కువయింది. ప్రపంచ చరిత్రలో దాని క్షిత్రి, పాత్ర పెరిగాయి. ప్రత్యేకించి ఆదేశాలలో చెప్పబడినట్లు పరోక్ష ప్రపంచయుద్ధం రాకుండా నివారించడమనే అత్యంత అవసరమైన కర్తవ్యాన్ని అదినెరవేరుస్తోంది.

### దేశానికీ, పౌరులకూ కలిగే లాభాలు

1966-70 సంవత్సరాల పంచవర్ష ప్రణాళిక సోవియటుదేశానికీ, పౌరులకూ చేకూర్చే లాభం ఏమిటి?

ఈయిదేళ్లలోనూ జాతీయ ఆదాయము 80 నుండి 41 శాతంవరకూ పెరుగుతుంది. తలకొక్కటికివచ్చే నిజాదాయాలు 80 శాతం పెరుగుతాయి. అందుకోసం మొత్తము పారిశ్రామిక ఉత్పత్తి రెట్టి పు మొత్తంవ్యవసాయ ఉత్పత్తి మూడోవంతు ఎక్కువ కావలసి వుంటుంది.

ఉత్పత్తి యొక్కసార్థకతను ఎక్కువ చేయడానికి మార్గాలు, పథకాలు ఆలోచించబడ్డాయి. ప్రత్యేకించి, జాతీయ ఆర్థిక వ్యవస్థలో ప్రభుత్వ పెట్టుబడులు 47 శాతము ఎక్కువఅవుతాయి. విజ్ఞానశాస్త్రాన్ని సాంకేతిక శాస్త్రాన్ని మరింత అభివృద్ధిచేయడానికి శ్రామిక శక్తిని, ఉత్పత్తిని పరిపూర్ణమొనర్చడానికి. ఉత్పత్తి శక్తులను ఇంకా ఎక్కువ వివేకంతో వ్యాపింపజేయడానికి తీసుకోవలసినచర్యలు నిర్ణయించబడ్డాయి. దేశంలో ఆర్థిక మేనేజిమెంటును లోపరహితం చేయడానికి, ప్రతి పారిశ్రామిక సంస్థ యొక్క కారవను శ్రామిక ప్రజల నైతికపోత్సాహాన్ని, ప్రజాస్వామిక ప్రాతిపదికనూ అన్ని రంగాలలోనూ ప్రజల అజమాయిషీని విస్తరింపజేయడం జరగడానికి గడచేసిన నిర్ణయాలు అమలు జరపబడతాయి.

పెట్టుబడిదారీ విధానములో సోవియట్ యూనియన్ అరికట్టే ఆర్థిక పోటీలో మరింత పురోగమించడానికి ప్రజల జీవన ప్రమాణాలను సాంస్కృతిక ప్రమాణాలను ఇంకా ఎక్కువ త్వరితగతిని పెంచడానికి ఈ కొత్త పంచవర్ష ప్రణాళిక అవకాశాలు లిస్తుంది కమ్యూనిజానికి పాదార్థిక, సాంకేతిక ప్రాతిపదికను నిర్మించడంలో చురుకైన ముఖ్యమైన ముందడుగు సాధించబడుతుంది అంటే, స్నేహయుతమైన, సౌఖ్యవంతమైన సమాజాన్ని దానికి కావలసిన పాదార్థిక, ఆత్మిక నిధానాన్ని నెలకొల్పడములో మరొక అడుగు ముందుకు వేస్తామన్న మాట. ఈలక్ష్యాల సాధనలో. సోషలిస్టు ప్రజాస్వామ్యాన్ని మరింతఅభివృద్ధిచేయడం. వివిధ జాతులకు చెందిన ప్రజలమధ్య మైత్రిని, కళలను, సంస్కృతిని, ఆరోగ్య రక్షణమొదలైనవాటిని పెంపొందింప చేయడమనేది కూడా ఇమిడి వుంటుంది.

### విదేశాలతో ఆర్థిక సంబంధాలు

విదేశాలతో ఆర్థిక సంబంధాల రంగములో సోవియటు యూనియన్ ఈ దిగువ కర్తవ్యాలను నెరవేర్చాలని ఆ ఆదేశాలలో పేర్కొనబడింది.

సోషలిస్టుదేశాలతో సంబంధాలను మరింత అభివృద్ధిచేసుకోడం, ప్రత్యేకించి, స్నేహము, పరస్పర సహాయము అనే ప్రాతిపదికపై అంతర్జాతీయ కమ విభజన చేసుకోడం.

వాణిజ్య సంబంధాలను పటిష్టము చేయడంద్వారానూ, ఆర్థిక సాంకేతిక సహాయాన్నివ్వడం ద్వారానూ. అభివృద్ధిచెందుతూన్న దేశాలతో సహకారాన్ని విస్తృతమొనర్చడం.

ఇతర దేశాలతో వ్యాపారాన్ని అభివృద్ధిచేసుకోడం.

సోషలిస్టు కూటమిని పటిష్టము చేయడం. అభివృద్ధిచెందుతూన్న దేశాలకు ఆర్థిక, రాజకీయ సాంకేతిక సాయాన్ని పాదించి వాటిని పటిష్టంచేయడము, దురాక్రమణ శక్తులను అదుపులోపెట్టడము అంతర్జాతీయ ఉద్రిక్తతను పడలించేయడం, అంతర్జాతీయ సంబంధాలను కొనసాగి చడములో శాంతియుత సహజీవన సూత్రాన్ని అమలు జరపడం ఇవే సోవియటు విదేశాంగ విధాన ధోరణులు. ఇవే తమ నూతన పంచవర్ష ప్రణాళికలో దేశీయ, అంతర్జాతీయ రంగాలలో సోవియటు ప్రజలు పెట్టుకున్న కర్తవ్యాలు.



సోవియట్ పారిశ్రామిక ప్రగతిని సూచించగల అభ్యుదయ స్ఫూర్తిదాయక దృశ్యం మాగ్నిటోగోర్స్క్ ఇనుము కుక్కర్మాగారమిది. రష్యాలో పారిశ్రామిక ఉత్పత్తులు 47-50 శాతం పెరుగుతాయి.

## ఆచరణలో సోవియట్ ప్రజాస్వామ్యం

మార్చి నెలాఖరున ప్రారంభం కాబోయే సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 23వ మహాసభకు 1 కోటి 21 లక్షలమంది పార్టీ సభ్యులూ, యావత్ సోవియట్ ప్రజలూ సన్నద్ధమవుతున్నారు

పార్టీమహాసభలకుముందు ప్రాథమిక పార్టీసంఘాల సమావేశాలు జరిపి, పార్టీ కార్యకలాపాలను గురించి చర్చించడం, పార్టీ ముఖ్య సంఘాలకు ఎన్నికలు జరపడం ఒక సాంప్రదాయము అయిపోయింది. పారిశ్రామిక సంస్థలలోనూ, వ్యవసాయ క్షేత్రాలలోనూ, విద్యా సంస్థలలోనూ, ఇతర సంస్థలలోనూ వుండే పార్టీసభ్యులందరూ, పార్టీ నెరవేర్చిన పనులనుగురించి కూలంకషంగా చర్చిస్తారు, లోపాలను విమర్శిస్తారు, భవిష్యత్ కార్యక్రమాన్ని నిర్ణయిస్తారు, లెనిన్ చే స్థాపింపబడినప్పటినుంచీ నేటివరకూ సోవియట్ కమ్యూనిస్టు పార్టీలో వున్న ప్రజాస్వామ్యం దీనిలోనే మనకు కనబడుతుంది. ప్రజాస్వామిక సూత్రంలో రెండు అంశాలు తప్పక వుండాలని లెనిను నొక్కి చెప్పారు, అవేవంటే ప్రజలకుఅన్ని విషయాలు తెలియజేయడం; కార్యకర్తలందరూ ఎన్నుకొనబడటం.

అన్నివిషయాలను ప్రజలకు తెలియజేయడం విషయానికి వస్తే, సోవియటు కమ్యూనిస్టుపార్టీ తన ఆశయాలను, కర్తవ్యాలను గురించి ఎల్లప్పుడూ దాపరికం లేకుండానే మాట్లాడుతూ వుంటుంది. తాను అనుసరించే ఆంతరంగిక, విదేశాంగ విధానాలనుగురించి ప్రజలందరికీ తెలియజేస్తూనే వుంటుంది. అపలు మరోలాగ ఎందుకు జరుగుతుంది? ప్రజలలో ఒకభాగమే కమ్యూనిస్టు పార్టీ అది వారి అగ్రశ్రేణి. కార్మిక వర్గపు, రైతాంగపు, మేధావి వర్గపు ప్రతినిధులనందరినీ అది వ్యక్తపరుస్తుంది. అందుచేతనే తన ప్రధాన పత్రికాలన్నిటినీ ప్రజల ముందుపెట్టి చర్చలను, విమర్శనలను సలహాలను ఆహ్వానిస్తుంది. ఆవిధంగానే గత ఏడేళ్ళలోనూ సోవియటు ఆర్థికాభివృద్ధి కోసం తయారు చేసిన పథకాన్ని, పార్టీ కార్యక్రమాన్ని, నిబంధనలను సోవియటు ప్రజలందరి ముందు వుంచి వారి అభిప్రాయాలను, సలహాలను తీసుకుంది. గత సంవత్సరం ప్రవేశపెట్టిన పారిశ్రామిక సంస్కరణలను గురించి ప్రజలందరికీ తెలియజేసింది. ప్రస్తుతం, ఆ ప్రతిపాదనలన్నీ ఫ్యాక్టరీలలోనూ, యంత్రాగారాలలోనూ కార్మికులచే చర్చింపబడుతున్నాయి. వాటిని ఎంతబాగానూ, ఎంతచురుకుగానూ అమలు జరపగలమనేది ఆ చర్చలు నిర్ణయిస్తాయి,

సోవియటు కమ్యూనిస్టు పార్టీలో అమలు జరుపబడే మరొక ముఖ్యమైన ప్రజాస్వామిక సూత్రం, అన్ని సంఘాల కార్యనిర్వాహకులను ఎన్నుకొనడము. పార్టీసంఘాలు చేసేపని, పార్టీసభ్యులందరి కార్యకలాపాలమీద, వారు ప్రదర్శించే చొరవమీద ఆధారపడి వుంటుంది. కేండిడేటు సభ్యుల రాజకీయలక్షణాలు, సామర్థ్యమూ, పూర్తిగానూ, వివరంగానూ తనిఖీ చేయబడతాయి. ఈ పని చేసేటప్పుడు ప్రతిపార్టీ సభ్యునికీ తన అభిప్రాయాలను చెప్పడానికీ, విమర్శ చేయడానికీ హక్కు వుంటుంది, ఉదాహరణకు, మాస్కోలో పార్టీసంఘాలకు జరిగిన ఎన్నికలలో 80 వేలకు పైగా పార్టీ సభ్యులుపాల్గొన్నారు. మాస్కోలో వున్న కమ్యూనిస్టులలో 6 శాతం మంది చర్చలలో పాల్గొన్నారు.

### కేంద్రీకృత ప్రజాస్వామ్యం

చర్చలు జరిగేటప్పుడు ప్రజలముగా వున్న అభిప్రాయం ముందుకు వస్తుంది. నిర్ణయాలు తీసుకోడానికి అదే ప్రాతిపదికగా అంగీకరింప బడుతుంది. తుదినిర్ణయం తీసుకొనబడే వరకూ అల్ప సంఖ్యాకులు తమ అభిప్రాయాలను సమర్థించుకునే హక్కువుంటుంది. కాని, నిర్ణయం తీసుకోబడిన తరువాత వారు అధిక సంఖ్యాకుల అభిప్రాయానికే లోబడి వుండాలి. సోవియటు కమ్యూనిస్టుపార్టీలో ఒక ప్రధానమైన సూత్రమైన కేంద్రీకృత ప్రజాస్వామ్యం అదే. ఈ సూత్రపు సారాంశం ఏమంటే, కమ్యూనిస్టు పార్టీలో ముఖ్య సంఘాలన్నీ సభ్యులచే ఎన్నుకోబడాలి. అదే సమయములో పార్టీలో ఒక గట్టి క్రమశిక్షణ వుంటుంది. అల్ప సంఖ్యాకులు, అధిక సంఖ్యాకులకు లోబడి వుండాలి.

సోవియటు కమ్యూనిస్టు పార్టీ కార్యకలాపాలకు ప్రాతిపదికగా వుండేవి పార్టీ నిబంధనలు, ఈ నిబంధనావళిని "ప్రజాస్వామ్యశాసనం" అని చెప్పవచ్చు. సామాన్య పార్టీ సభ్యులు కోరేదంతా పూర్తిగా నెరవేర్చబడాలని ఆ నియమావళి ఆదేశిస్తుంది. ఎన్నుకొనబడే పార్టీ కమిటీల కూర్పు, నియమిత కాలాలలో పునర్నిర్మింప బడుతూ వుండాలని, సభ్యులను ఎన్నిక చేయడములోనూ, నిరాకరించడములోనూ, విమర్శించడము లోను స్వాతంత్ర్యం వుండాలని, ఎన్నికలు రహస్య ఓటింగు పద్ధతిలో జరగాలని ఆ నిబంధనలు ఆదేశిస్తున్నాయి. వ్యక్తిగత సమస్యలపై చర్చలు కామ్రేడ్లీ భావంతో జరిగేటట్లు, అవతలి కామ్రేడు ఏ పదవిలో వున్నాసరే వారిని విమర్శించే హక్కు ప్రతిపార్టీ సభ్యునికీ వుండేటట్లు, కేంద్ర పార్టీ కమిటీతో సహా ఏపార్టీ కమిటీ చేసిన ప్రతిపాదన నైనా, ప్రకటననైనా విమర్శించే హక్కు ఉండేటట్లు పార్టీ నిబంధనలు గ్యారంటీ ఇస్తాయి.

### ప్రజాస్వామ్యానికి ఆదర్శం

ఆ విధముగా, ప్రజల అగ్రశ్రేణి అయిన సోవియటు కమ్యూనిస్టుపార్టీ సోవియటు సమాజాని కంతకూ ప్రజాస్వామ్యంలో ఒక ఆదర్శంగా వుంది. ఈ సోషలిస్టు దేశ జీవితములో ఏ అంశాన్ని తీసుకుని పరిశీలించినా, అందులో ప్రజాస్వామ్యం ఆయేటికాయేడు అభివృద్ధి చెందుతూఉన్నట్టుతెలుస్తుంది. శ్రామిక ప్రజల ప్రతినిధులతో ఏర్పడిన సోవియట్లు, పట్టణాలలోనూ, గ్రామీణ ప్రాంతాలలోనూ, పరిఢవిల్లు చెందిన ప్రభుత్వ సంస్థలు. దేశములో ఇవే పెద్దప్రజా సంఘాలు, దేశపు ఆంతరంగిక కార్యకలాపాలను నడపడములో దాదాపు 60 లక్షల మంది ప్రజా ప్రతినిధులు పాల్గొంటున్నారు. ఈ సోవియట్లలో స్వచ్ఛంద ప్రజాసేవా కార్యకర్తలు 2 కోట్ల 80 లక్షలకు పైగా వున్నారు.

సోవియటు సమాజంలో అమలు జరుగుతూన్న ప్రజాస్వామ్యములో మనకు స్పష్టముగా కనబడే విషయం ఏమంటే, దేశపు ఆర్థికజీవితంమీద, ప్రభుత్వ యంత్రాంగపు కార్యకలాపాలమీద ప్రజలకున్న కంట్రోలు ఈ అజమాయిషీలో లక్షలాది ప్రజలు పాల్గొంటారు,

సోవియటు వ్యవస్థ లోనూ సోషలిస్టు జీవితం అంతటిలోనూ ప్రజాస్వామ్య మనేదిఒక యంత్రంగా కాక, వాస్తవంగా, శ్రామిక ప్రజల జీవితములోనూ, వారి సాంఘిక, రాజకీయ కార్యకలాపాలలోనూ, ఉత్పత్తి రంగములోనూ అమలు జరుప బడుతోంది. మన సమాజం. కమ్యూనిజంవైపు ఇంకా పురోగమించుతున్న తరాలది సోషలిస్టు ప్రజాస్వామ్యం మరింత అభివృద్ధి చెందుతూ వుంటుంది. సోవియటు ప్రజా జీవితములో ఒక భాగం అవుతుంది.

సోవియటు సమాజములో జరిగే యీ క్రమ విధానానికి కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం వహిస్తోంది. తన పార్టీ సభ్యులలోనే అత్యంత పరిపూర్ణమైన ప్రజాస్వామిక రూపాన్ను ప్రవేశపెట్టడం ద్వారానూ తమతమ పార్టీ సంఘాల వ్యవహారాలను నిర్వహించే పనిలోకి పార్టీ సభ్యులందర్నీ తీసుకురావడం ద్వారానూ, సోవియటుదేశములో ప్రజా స్వామ్యం అభివృద్ధి చెందడానికి అది యెక్కువ అవకాశాలను కల్పిస్తోంది.

## "మనం సరైన మార్గం అనుసరిస్తున్నాము"

### -లియోనిడ్ బ్రెజ్నేవ్ ప్రసంగం

క్రెమ్లిన్ మహాసభల భవనములో మార్చి 29 మంగళవారంనాడు సరూపేళమైన 6.00 మంది ఉద్దేశించి లియోనిడ్ బ్రెజ్నేవ్ ప్రసంగిస్తూ గత సంవత్సరాలల్లో సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 20వ, 22వ మహాసభలు నిర్దేశించిన పంథాకే కట్టుబడి వుంటూ వచ్చిందని ప్రకటించాడు.

23వ మహాసభ ప్రతినిధులు (మహాసభలు ప్రతినాల్గు సంవత్సరాలకొకపర్యాయం జరుగుతాయి) ఒక కోటి ఇరవై ఐదులక్షల మంది పార్టీ సభ్యులకు ప్రాతినిధ్యం వహిస్తున్నారు ఇందులో దాదాపు 80 లక్షల మంది సభ్యులు గత నాలుగేళ్లల్లో పార్టీలో చేరారు. కమ్యూనిజం నిర్మాణ పోరాటములో, సమస్త దేశాలప్రజల మధ్య స్నేహం కోసం, కొత్త ప్రపంచయుద్ధాన్ని అరికట్టడంకోసం అనుసరించే శాంతియుత విదేశాంగ విధానములో ప్రజా ముఖ్య ప్రయోజనాలను ప్రతిఫలింపజేసే సోవియట్ దేశ కమ్యూనిస్టు పార్టీ యొక్క పరపతి. అధికారత్వం క్రమముగా పెంపొందుతున్నాయనడానికి యిదొక నిదర్శనమని బ్రెజ్నేవ్ ఉద్ఘాటించారు.

సప్తవర్ష ప్రణాళికను పూర్తిచేయడంలో జాతీయార్థిక రంగం, వైజ్ఞానిక, సాంకేతిక, సాంస్కృతిక రంగాల్లో సాధింపబడిన కొత్త విజయాల్లో సోవియట్ దేశ అంతరంగిక శాంతివృద్ధి ద్యోతకమవుతున్నదని బ్రెజ్నేవ్ అన్నారు ఈ విజయాలు "సోవియట్ దేశాన్ని ఆర్థికముగా, రాజకీయము, సైనికముగా మరింత శక్తిమంతం చేశాయి"ని సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ ప్రథమ కార్యదర్శి చెప్పారు.

అధునిక ప్రపంచ పరిస్థితికి సంబంధించిన సమస్యలను గురించి ప్రస్తావిస్తూ లియోనిడ్ బ్రెజ్నేవ్, "అంతర్జాతీయ పరిస్థితి తీవ్రమయింది"అన్నారు. "శాంతి, సామ్రాజ్యవాదులయొక్క దురాక్రమణ దురాక్రమణ పూరితమైన విధానంవల్ల తీవ్రమైయిన పరిస్థితివల్ల ప్రపంచ బలాబలాల్లో సామ్రాజ్యవాదం వైపు మొగ్గువచ్చిందని అనుకోకూడదు. అందుకభిన్నముగా, సామ్రాజ్యవాదం చారిత్రకాభివృద్ధి అడ్డగలిగే పరిస్థితిలో లేదని జీవితం తెలియజేసింది. నేటి అభ్యుదయశక్తులు తమదే పైచేయిగా దాడిని కొనసాగిస్తుండడములో యిది వ్యక్తమవుతున్నది. సోవియట్ దేశం. యావత్తు సోషలిస్టు ప్రపంచం యొక్క అంతర్జాతీయ పలుకుబడి పెరుగుతున్నది. తమ స్వాతంత్ర్యం కోసమూ, అభ్యున్నతి కోసం పోరాడుతున్న దేశాలు, ప్రజలు నూతన విజయాలను సాధిస్తున్నారు. పెట్టుబడిదారీ దేశాల్లోని కార్మికవర్గంచురుకుగా పని చేస్తున్నది. అంతర్జాతీయ కమ్యూనిస్టు, కార్మికవర్గోద్యమం అభివృద్ధి చెందుతున్నది. (ఈనాడు 88 కమ్యూనిస్టు పార్టీల్లో 5 కోట్లమంది యోధులు యేకమై వున్నారు. 1961 లోగాయితు కమ్యూనిస్టులసంఖ్య ఒకకోటి40లక్షలు పెరిగింది). ఆర్థికమాంద్యానికి యెదురవుతున్న ఇబ్బందుల గురించి, ముఖ్యంగా రైతాంగ కమ్యూనిస్టుల నాయకులతో యేర్పడిన తీవ్రవిభేదాలను గురించి ప్రస్తావిస్తూ బ్రెజ్నేవ్ యీ విభేదాలను మార్క్సిజం- లెనినిజం సూత్రాలను అనుసరించి అధిగమించడానికి సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ తీసుకొంటూ వచ్చిన చర్యలను గురించి చెప్పారు.

"విభేదాలను గురించి రైతాంగ కమ్యూనిస్టుపార్టీ నాయకులతో యెప్పుడైనా సమస్యలు వస్తే పరిశీలించడానికి మనం నిర్ధంగా వున్నాము చిట్టచివరకు మన పార్టీలు, మన ప్రజలు యీ యిబ్బందులన్నింటినీ అధిగమించి ఉన్నాడి మహత్తర విప్లవ ప్రయోజనాలకై జరిపే పోరాటంలో సమష్టిగా ముందుకు పోగలమని మనం విశ్వసిస్తున్నాము. కమ్యూనిస్టుపార్టీల అంతర్జాతీయ సమావేశాలు, కమ్యూనిస్టుల అంతర్జాతీయ సంఘీభావతను రేకెత్తడానికి అనుభవం ద్వారా విలువైన పద్ధతులు. పరిపక్వమయినప్పుడు కొత్త సమావేశం లోపం మనం ఆశపడుతున్నాము,అన్నారు బ్రెజ్నేవ్

శాంతి నిలకడలో జాతీయ విముక్తి ఉద్యమం ప్రాముఖ్యతనూ, ఎలాంటి పెత్తందారీ విధానానికి వ్యతిరేకంగా ప్రజలు జరుపుతున్న పోరాటానికి సోవియట్ దేశం యిస్తున్న ఆశ ముందు యిస్తూవుండగల మద్దతునూ గురించి వివరించారు. అనియా-ఆఫ్రికా దేశాల్లో అధిక సంఖ్యాక దేశాలతోనూ బంధాలు విజయవంతంగా పెంపొందడం సంతృప్తిలో గుర్తింపబడింది.

బ్రెజ్నేవ్ యిలా అన్నారు: వాస్తవంగా మన పొరుగుదేశాలుగా పరిగణించడానికి విలైన భారతదేశం, పాకిస్తాన్‌లాంటి స్వయంపరిపాలనా రాజ్యాలతో సంబంధాలను పెంపొందించుకోడానికి కేంద్రకమిటీ, సోవియట్ ప్రభుత్వం శాశ్వతమైన ప్రయత్నం చేస్తూవుంటాయి; ఇప్పుడు యింకా యెక్కువ శ్రద్ధచూపుతున్నాయి. ఏమీ మిగిలిన్న యీ కాలంలో భారతదేశంలో, చాలా మహత్తర ప్రజలతో కాలపరీక్షనిలబడిన మన స్నేహం యింకా పెంపొందింది పాకిస్తాన్‌తో సంబంధాలుకూడా కొంత మెరుగు అయ్యాయి.

సోవియట్ పక్షం ప్రతిపాదించిన ప్రకారం, సోవియట్ ప్రభుత్వాధినేత కూడా పాల్గొన్న భారత దేశం, పాకిస్తాన్‌ల తాష్కెంట్ సమావేశం ఒక ముఖ్యసంఘటన. ఈ సమావేశం జరగడం దానిఫలితాలు. ప్రపంచ ప్రజలు దానిని గురించి చేసిన వాస్తవమైన మదింపు సోవియట్ ప్రభుత్వం యొక్క శాంతిప్రియ విదేశాంగ విధానానికి ప్రజలకు యొక్కటి గొప్ప గౌరవం వున్న దోపన్నట్టుగా తేలిస్తుంది.

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో ఆసియా, ఆఫ్రికా లాటిన్ అమెరికా ప్రజల ఐక్యతను పటిష్టం చేయడం మన కాలపు ప్రముఖాంశాల్లో ఒకటి. ఈ పోరాటంపట్ల సోవియట్ ప్రజలు సానుభూతి చూపడమే గాక ఉత్సాహపూరితమయిన కార్యశీల మద్దతును యిస్తున్నారు. మహాసభ ప్రతినిధులందరూ, విదేశీ ప్రతినిధివర్గాల్లో అనేకులు పాల్గొన్నారు. లియోనిడ్ బ్రెజ్నేవ్, స్వతంత్ర రాజ్యాలకు వ్యతిరేకంగా దురాక్రమణ కుట్రలు, విధ్వంసక చర్యలు జరిపే దుష్టవిధానాన్ని ఖండించి పెత్తందారీ విధానం, వలసవాద పెత్తందారీ విధానాల పీడన నుండి అంతిమ విముక్తి పొందడానికి ప్రజలు జరిపే పోరాటాన్ని బలపర్చడం తన అంతర్జాతీయ విధ్యుక్త ధర్మంగా సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ భావిస్తున్నట్టు ప్రకటించారు.

అమెరికా దక్షిణవియత్‌నామ్ ప్రజలపై జరుపుతున్న మారణ యుద్ధము. వియత్‌నామ్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ మీద అది జరుపుతున్న దారిదోపిడీ యుద్ధం మానవాళి అగ్రగామిని అవమానం చేస్తున్నది. సామ్రాజ్యవాదానికి విన్నముగా, అమెరికా వియత్‌నామ్‌పై దురాక్రమణ మార్గంలో ఇంకా ముందుకు పోయినట్లయితే వియత్‌నామ్‌కు సోవియట్ దేశం దానియొక్క యితర సోషలిస్టుమిత్రులు. సోదరులు యింకా యెక్కువగా యిచ్చే మద్దతును యెరుగొచ్చునని వస్తుందని బ్రెజ్నేవ్ ప్రకటించారు.

దురాక్రమణ, బలప్రయోగాల విధ్వంసకరమైన భూమిలో శాంతియుత సహజీవనపు మంచిఫలాలను పండించడం అసాధ్యం

(వాల్గువ పేజీ చూడుడు)

## సోవియట్ దేశ కమ్యూనిస్టుపార్టీ 23వ మహాసభ:

# అభివృద్ధి చెందుతున్న దేశాలు

నేడు సోవియటు దేశములో ఎక్కడచూసినా, మార్చి 29 వ తేదీన జరగబోయే సోవియటు కమ్యూనిస్టుపార్టీ 23వ మహాసభను గురించే చర్చలు జరుగుతున్నాయి. నాలుగేళ్ళకొకసారి జరిగే యీ మహాసభలు కమ్యూనిస్టు పార్టీకి అత్యంత ప్రధానమైనవి. ఆ మహాసభలలో జరిగే చర్చలు సోవియటు ప్రజలకు చాలా ఆసక్తిని కలిగిస్తాయి. ఎందుచేతనంటే, యీ చర్చలలో నియమిత కాలాలలో దేశం సాధించిన విజయాలు మదింపు చేయబడతాయి. సమస్యలు, లోపాలు సమీక్షింపబడతాయి భవిష్యత్ కార్యక్రమాలు నిర్ణయించబడతాయి.

సోవియటు దేశపు అభివృద్ధి నూతన సాంఘిక వ్యవస్థను నిర్మించడంలో దాని అనుభవమూ, అభివృద్ధి చెందుతూన్న దేశాలకు ప్రత్యేకించి ఆసక్తిదాయకమైనవి. సోవియటు యూనియన్ ఉద్భవించడం, అంతర్జాతీయ సంబంధాలలో అది తీసుకువచ్చిన మార్పులు, మూలముగా శామ్యవాదగా స్వాతంత్ర్యాన్ని పొందామని ఆ దేశాలకు బాగా తెలుసు.

### లెనిన్ ఆదేశం

అభివృద్ధి చెందుతూన్న దేశాలతో స్నేహ సంబంధాలను నెలకొల్పుకోవడం, అని తమ స్వాతంత్ర్యాన్ని సంఘటిత పర్చుకోడానికి అన్నివిధాల సహాయ పడటం తన అంతర్జాతీయ కర్తవ్యమని సోవియటుదేశం భావిస్తోంది. లెనిను ఆదేశానికి పూర్తిగా అనుగుణమైనది. అక్టోబరు విప్లవానికి కొద్దిరోజులక్రితం లెనిను యిలా రాశారు. ఆస్యాలో సోషలిస్టు విప్లవము విజయవంతమైతే, "మంగోలియన్లకు, పర్షియన్లు, భారతీయులకు ఈజిప్షియన్లకు సహాయము చేయడానికి ప్రయత్నిస్తాము. వారు యంత్రాలను ఉపయోగించేటట్లు, కర్రను తగ్గించుకునేటట్లు, ప్రజాస్వామ్యాన్ని సోషలిజాన్ని నెలకొల్పుకునేటట్లు సహాయపడతాము".

కమ్యూనిస్టుపార్టీ 21వ మహాసభ సందర్భంలో సోవియటు దేశం పై విషయమై ఇంతవరకూ తానుచేసిన పనికి సంతృప్తి పడవచ్చు, ఆర్థిక, రాజకీయ,సాంస్కృతిక రంగాలలో అభివృద్ధి చెందుతూన్న దేశాలలో సోవియటు సంబంధాలు ఒక నూతన వెల్లువను తీసుకువచ్చాయి. ఈ దేశాలలో 600 పారిశ్రామికసంస్థలను, 100 విద్యాసంస్థలను నెలకొల్పడానికి సోవియటుదేశం సహాయంచేస్తోంది. ఈ దేశాలనుండి వచ్చే వేలకొలది యువతీ యువకులు సోవియటు దేశంలోని ఉన్నత విద్యాసంస్థలలో ఉచితంగా విద్యల నభ్యసిస్తున్నారు. తాష్కెంటు ప్రకటన:

ఈ దేశాలలో సోవియటుదేశానికున్న రాజకీయ సంబంధాలు ఎంతబాగా వున్నదీ తాష్కెంట్ ప్రకటనలో మనకు కనిపిస్తుంది. ఇండో-పాక్ ఉపఖండములో ఉద్రిక్తతను పడలింపడానికి ఆ ప్రకటన తోడ్పడింది, కొత్తగా స్వాతంత్ర్యం పొందిన దేశాలు తమ మధ్యవుండే సంబంధాలను మామూలు స్థితికి తెచ్చుకునే మార్గాన్ని అది చూపించింది. తాష్కెంటు ప్రకటన సార్థకతను గురించి వర్ణిస్తూ, "అబ్జర్వర్" అనే బ్రిటిష్ పత్రిక "పాశ్చాత్యములో జరిగిన ఒక అపూర్వమైన ఇంద్రజాలము"అని వ్రాసింది.

భారత - పాకిస్తాను దేశాలకు సోవియటు దేశంపట్ల గల విశ్వాసమే తాష్కెంటు సమావేశం విజయవంత మవడానికి కారణం.

అభివృద్ధిచెందుతున్న దేశాలపట్ల సోవియటుదేశం అనుసరించే విధానాలను, 23వ పార్టీ మహాసభ మరోసారి ధ్రువ పరుస్తుంది. భవిష్యత్తులో వాటికి మరింత ప్రోత్సాహాన్ని బలాన్ని ఇస్తున్నది. చర్చల నిమిత్తం విడుదలచేయబడిన పార్టీ మహాసభ శాలూకు ఒక పత్రంలో దీనికి నిదర్శనం కనిపిస్తుంది. సోవియటు పంచవర్ష ప్రణాళికను గురించిన ఆదేశాలను తెల్పే పత్రమే అది.

ఆ పత్రములో, అభివృద్ధిచెందుతూన్న దేశాలతో ఆర్థిక సంబంధాల విషయంలో సోవియటు దేశం ఏ విధానాన్ని అనుసరించవలసిందీస్పష్టముగా తెలియజేయబడింది, అవేవంటే, "ఆసియా ఆఫ్రికా,లాటిను అమెరికాలలో అభివృద్ధి చెందుతూన్న దేశాలతో వర్తకసంబంధాలను, ఆర్థికసహకారాన్ని ఎక్కువ చేయడం.

"అభివృద్ధి చెందుతూన్న దేశాలతో వర్తకాన్ని యెక్కువ చేయడములో అన్నిటికంటే ముఖ్యంగా ఆదేశాలు తమ జాతీయ ఆర్థిక వ్యవస్థను నిర్మించుకోడానికి తోడ్పడే యంత్రాలను, యితర పారిశ్రామిక సరకులను యెక్కువ సప్లయిచేయడం, అదే విధముగా ఆయాదేశాలలో ఉత్పత్తి అయ్యే వ్యవసాయసరకులను,పారిశ్రామిక సరకులను, ముడిసరుకులను ఎక్కువగా కొనడము జరగాలి.

"అభివృద్ధి చెందుతూన్న దేశాలకు సాంకేతిక సహాయాన్ని అందజేయడం మూలముగా ఆయాదేశాలు తమజాతీయ పరిశ్రమలను నెలకొల్పు కొనగలుగుతున్నాయి

8వ సంయుక్త వారం

శకుంతలా దుష్యంతప్రాణాల్లో మానవ జీవితపు భిన్న ప్రవాహ సరణులు -ధర్మకామములు - ప్రబోధింపబడిన మనోహరగాథ.

రాజ్యం ప్రొడక్షన్స్ శకుంతల

(తెలుగు)

నిర్మాతలు: శ్రీధరరావు, లక్ష్మీరాజ్యం — దర్శకుడు: కె. కామేశ్వరరావు

సంగీతం: ఘంటసాల — సంభాషణలు: సముద్రాల

తా: ఎన్. టి. రామారావు, బి. సరోజాదేవి, పద్మశ్రీ నాగయ్య, రేలంగి, రమణారెడ్డి, పద్మనాభం, ముక్కామల, కాంతారావు, శారద, ఇ. వి. సరోజ, నిర్మల.

ప్రభాత్ హైదరాబాద్ — సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్

ఆటలు: 1-45, 5-30, 9-15

మరియు రాజరాజేశ్వరి-వరంగల్ — రమేష్-విజయవాడ



విజయవంతమైన 14వ సంయుక్తవారం




రీగల్ హైదరాబాద్ — సైలెక్టు బోలారం

ఈ రోజు 3 ఆటలు: 2-15, 6-00, 9-30

- ఉషా రిలీజ్



4 రోజులు మాత్రమే

ఆర్. ఆర్. ప్రొడక్షన్స్

*శభాష్ సూరి*

తా: ఎన్. టి. రామారావు, కృష్ణకుమారి.

అలంకార్- సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30



నేటి రాత్రి — నేటి రాత్రి

వార్తా అంతర్జాతీయ చలన చిత్రోత్సవంలో బహుమతి పొందిన చిత్రం.

రాజ్యం పిక్చర్స్

నర్తనశాల

మహాభారతంలోని విరాటపర్వం

తా: ఎన్. టి. రామారావు, సావిత్రి, రంగారావు, నాగ్, విజయలక్ష్మి, రేలంగి, శ్రీమతి లక్ష్మీరాజ్యం

బసంత్ - హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

-నవయుగ


# వారఫలములు

## శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

3-4-1986 ఆదివారము నుంచి 9-4-1986 శనివారము వరకు

గ్రహగతి: వృషభములో రాహువు - మిథునములో గురుడు - వృశ్చికములో కేతువు - కుంభములో శుక్రుడు 7 వరకు బుధుడు 8 వరకు శని - మీనములో రవి 8 నుంచి బుధుడు 9 నుంచి శని 8 వరకు కుజుడు- మేషములో 9 నుంచి కుజుడు - సింహ, కన్యా, తులా వృశ్చికములలో చంద్రుడును సంచరించెదరు.

### మేషం

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము

ఈవారము వష్టమముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. కానీవాని, కలహము, ఆపద, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 7 వరకు ఇనుమడించిన సంతోషము 8 నుంచి అనారోగ్యము 8 వరకు లాభము సంతాపము 9 నుంచి శోకము. భేదము 3, 9 తేదీలు తప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. ఆశ్విని - ధన విషయమైప్రయత్నము. 4 ఇష్టమిత్రగోష్ఠిఅన్యసహాయాపేక్ష, 8 బంధు దర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాఫల్యము. భరణి - మాతవ వ్యాపార ప్రయత్నము. 4 బంధు దర్శనము ధన లాభము. 8 బంధు దర్శనము వాటకములు సినిమాలు చూచుట. 9 ఇష్టమిత్ర గోష్ఠి, చిత్రవస్త్రధారణ. కృత్తిక ఆకస్మిక రాజసమ్మానము. 5 ఇష్టమిత్ర గోష్ఠి, స్వకార్యానుకూల్యము 9 బంధు దర్శనము. సంగీత సరస సల్లాపములు ఇష్టమిత్ర గోష్ఠి స్వేచ్ఛావిహారము.

### వృషభం

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి మృగశిర 1, 2 పాదములు

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము లాభము ఎడతెగకుండా వుంటుంది కాని దిగ్గుణీకృతభీతి, అవమానము. సంప్రాప్తమవుతవి. 7 వరకు శత్రువాళము 8 నుంచి సంతోషము 8 వరకుజయము, వైరము 9 నుంచి సంతాపము, ఇనుమడించిన లాభము. 6, 7, 8, 9 తేదీలు మంచివి రోహిణి. మిత్రజన సహాయము 5 బంధు దర్శనము అధిక వ్యయము ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్ర ధారణ. 9 బంధు దర్శనము ధనలాభము మృగశిర - స్వాధికారాభివృద్ధి 5 బంధు దర్శనము. వ్యర్థమగా తిరుగుట, 6 ఇష్టమిత్ర గోష్ఠి. నీచకార్య ప్రవీణ.

### మిథునం

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభించి ధన ప్రాప్తితో అంతమవుతుంది. జయప్రదమైన కాలము. స్త్రీ లాభము ఒనగూడుతుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా వుంటుంది. కాని శిష్టుల, వాని సంప్రాప్తమవుతవి. 7 వరకు కార్యవిఘ్నములు, 8 నుంచి శత్రువాళము, 8 వరకు కుటుంబ పీడ, ధనవాళము 9 నుంచి వైరము ఇనుమడించిన జయము. 3, 8, 9 తేదీలు మంచివి. ఆర్ద్ర - మిత్రజన సల్లాపము 6 బంధు దర్శనము పుణ్యక్షేత్రాచరణ ఇష్టమిత్రగోష్ఠి వృథాశ్రమ. పునర్వసు వంచకులైన మిత్రులవల్ల మోసము 6 బంధుదర్శనముపుణ్యక్షేత్రాటణము 7 ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి.

### కర్కాటకం

పునర్వసు 4 వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి నష్టముతో అంతమవుతుంది లాభప్రదమైన కాలము కానిక్లేశము భీతి, దరిద్రదశ, దుఃఖము సంప్రాప్తమవుతవి. 7 వరకు సంతోషము 8 నుంచి కార్యవిఘ్నములు 8 వరకు వ్యయము, ఇనుమడించిన దుఃఖము, 9 నుంచి ధన లాభము కుటుంబ పీడ, 4, 5 తేదీలు మంచివి; పుష్యమి- కించిద్ధనలాభము. 8 ఇష్టమిత్ర గోష్ఠి. ధన వ్యయము. 7 బంధు దర్శనమునీటికి సంబంధించిన వస్తులాభము ఇష్టమిత్రగోష్ఠి శరీర పీడ. ఆశ్లేష- యత్నీకృతకార్యాలసత్వము. 5 బంధు దర్శనము ధననిష్కర్షచ్చి 7 బంధు దర్శనము దేవతాభక్తి. 8 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

### సింహం

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము

ఈవారము సుఖముతో ప్రారంభమై అనారోగ్యముతో అంతమవుతుంది లాభప్రదమైన కాలము. కాని విరోధము, హాని, అనారోగ్యము, క్లేశము సంప్రాప్తమవుతవి. 7 వరకువ్యయము 8 నుంచి సంతోషము 8 వరకు భీతి దండుగలు 9 నుంచి వ్యయము, దుఃఖము. 6, 7, 8 తేదీలు మంచివి సుఖ - క్రయవిక్రయ మూలక ధన లాభము. 4 ఇష్టమిత్ర గోష్ఠి కార్యాటంకము. 8 బంధు దర్శనము, ధనలాభము. ఇష్టమిత్ర గోష్ఠి, స్త్రీ సల్లాపము. పుబ్బ - మిత్రజనవళ కార్యానుకూల్యము 4 బంధు దర్శనము పుణ్యక్షేత్రాచరణ 8 బంధు దర్శనము త్యోతిష విద్యాభ్యసనము 9 ఇష్టమిత్ర గోష్ఠి. శోభివిలాసము ఉత్తర యత్న కార్యదీక్ష. 5 ఇష్టమిత్రగోష్ఠి మధుర పదార్థ భక్షణము 9 బంధు దర్శనము మతిమరపు, ఇష్టమిత్రగోష్ఠి శోకోల్లత్వము.

### కన్య

ఉత్తర 2, 3, 4 పాదములు.

హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది సుఖప్రదమైన కాలము, కాని అనారోగ్యము. క్లేశము. ధన నాశము సంతాపము సంప్రాప్తమవుతవి. 7 వరకు అభరణ ప్రాప్తి 8 నుంచి వ్యసనము 8 వరకు ఇనుమడించిన సుఖము కలహము 9 నుంచి భీతి, దండుగలు 8 9 తేదీలు మంచివి హస్త-యత్నీకృత కార్యసాధనము. 5 బంధు దర్శనము అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 9 బంధు దర్శనము ధనలాభము, చిత్త - పూర్వ సహకార్య విఘ్నాణము. 5 బంధు దర్శనము అన్న కుటుంబాలతో పరిచయము. 6 ఇష్టమిత్ర గోష్ఠి, కలనివచ్చిన పని చెడుట.

### తుల

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది శత్రువులు నశించిపోతారు. సంతాపయోగ క్షేమములు మేలుగా ఉంటవి. సుఖము అవిచ్ఛిన్నముగా వుంటుంది కాని పొరపాట్లు వుంటవి. 7 వరకు దరిద్రదశ 8 నుంచి ఆభరణ ప్రాప్తి. 8 వరకు లాభము, పీడ, 9 నుంచికలహము; ఇనుమడించినసుఖము స్వాతి - ప్రయత్నముతో కార్యసాధనము; 6 బంధు దర్శనము శోకనము వల్ల నీరసము ఇష్టమిత్రగోష్ఠిఅర్థము విశాఖ - ఆకస్మిక ధనవ్యయము 6 బంధుదర్శనము సాధుజన సందర్శనము 7 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవస్తు సందర్శనము.

### వృశ్చికము

విశాఖ 4 వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ

ఈవారములాభముతోప్రారంభమై సుఖాంతమవుతుంది. శుభప్రదమయిన కాలము; కాని చిత్తచాంచల్యము; ద్విగుణీకృతభీతి, హాని సంప్రాప్తమవుతవి, 7 వరకు ఇనుమడించిన శుభము; 8 నుంచి దరిద్రదశ, 8 వరకు అనారోగ్యము, వైకల్యము, 9 నుంచి లాభము; పీడ 3 వ తేదీ మంచిది. అనూరాధ - విచిత్ర వస్తులాభము. 8 ఇష్టమిత్రగోష్ఠి, ఆభరణవస్తుప్రాప్తి. 7 బంధు దర్శనము సంఘములో గౌరవము. ఇష్టమిత్ర గోష్ఠి మంద వ్యవహారములు; జ్యేష్ఠ - రాజకీయ వ్యవహారభీతి. 8 బంధు దర్శనము ధన వ్యవహారములో ఆలోచన. 7 బంధు దర్శనము మృదు మధుర పదార్థ భక్షణము; 8 ఇష్టమిత్రగోష్ఠి, ఉల్లాసము.

### ధనుస్సు

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. ఆరోగ్యప్రదమైన కాలము. సుఖము ఇనుమడించి యుంటుంది. కాని లోకలచూపులోచులకనయగుట. క్లేశము సంప్రాప్తమవుతవి. 7వరకు వ్యయము 8 నుంచి శుభము, 8 వరకు శత్రుభీతి, సంపద 9 నుంచి అనారోగ్యము వైకల్యము 4, 5 తేదీలు మంచివి. మూల - ఆకస్మికవ్యవహారాటంకము 4 ఇష్టమిత్ర గోష్ఠి. సాహస కార్యాచరణము. 8 బంధు దర్శనము; శుభవార్తలు వినుట; ఇష్టమిత్రగోష్ఠి. ప్రియవస్త్రధారణ. పూర్వాషాఢ - రాజకీయ వ్యవహారజయము. 4 బంధు దర్శనము ధనలాభము; 8 బంధు దర్శనము నాట్యదర్శనము 9 ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. ఉత్తరాషాఢ - రాజకీయ వ్యవహార జయము. 5 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 9 బంధు దర్శనము అవ్యవస్థల నివారణము. ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము

### మకరం

ఉత్తరాషాఢ 2, 3, 4 పాదములు. శ్రవణం ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది. సంపద్ప్రదమైన కాలము. సుఖము అవిచ్ఛిన్నముగా వుంటుంది. అదృష్టము కలవి వస్తుంది. కాని హాని, దుఃఖము సంప్రాప్తమవుతవి. 7 వరకు ఇనుమడించిన లాభము 8 నుంచి వ్యయము, 8 వరకు లాభము, ఇనుమడించినహాని, 9 నుంచి శత్రుభీతి. ఇనుమడించిన సంపద 6 7, 8 తేదీలు మంచివి. శ్రవణం - వ్యాపారాది ఉద్యోగ మూలక ధన లాభము 5 బంధు దర్శనము అప్రియవార్తా శ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, శయ్యాభోగము. 9 బంధు దర్శనము మానసోల్లాసము ధనిష్ఠ- సంగీతసాహిత్యపరసల్లాపములయందు ఆసక్తి. 5 బంధు దర్శనము అనవసరప్రవాసంగములు 6 ఇష్టమిత్రగోష్ఠికృషి విషయమై ఆలోచన.

### కుంభం

ధనిష్ఠ 3, 4, పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు

ఈవారము లాభముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది ఆరోగ్యప్రదమైన కాలము. సంపద అవిచ్ఛిన్నముగా వుంటుంది. కాని కలహము, భీతి, సంప్రాప్తమవుతవి. 7 వరకు నిర్బంధ పరిస్థితి 8 నుంచి లాభము 8 వరకు ఆపద, వ్యయము 9 నుంచిహాని, ఇనుమడించిన లాభము 3, 8, 9 తేదీలు మంచివి. శతభిషం - స్వప్నశాస్త్రాలోచనము, 6 బంధు దర్శనము చంచల మనస్సు. ఇష్టమిత్రగోష్ఠి, మనో వైకల్యము. పూర్వాభాద్ర - ఆకారణ శత్రుత్వము. 6 బంధు దర్శనము కఠిన సంభాషణ 7 ఇష్టమిత్ర గోష్ఠి, చపలత్వము.

### మీనం

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి

ఈవారము ధనప్రాప్తితో ప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది. ఐశ్వర్యప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా వుంటుంది కాని స్థానచలనము విడువరివ్యయము కలహము సంప్రాప్తమవుతవి. 7 వరకు అనారోగ్యము 8 నుంచి నిర్బంధ పరిస్థితి 8 వరకు భేదము. శోకము, 9 నుంచి ఇనుమడించిన వ్యయము ఆపద సంప్రాప్తమవుతవి. 3, 4, 5 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర - ఆత్మబంధువైషమ్యము. 8 ఇష్టమిత్ర గోష్ఠి ఘనకార్యప్రయత్నము. 7 బంధుదర్శనము సత్కథాశ్రవణము, ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవలన భయము. రేవతి - పాణిమిత్ర వైషమ్యము. 8 బంధు దర్శనము ధనవిషయమైప్రయత్నము. 7 బంధు దర్శనము దూరవార్తా శ్రవణము. 8 ఇష్టమిత్రగోష్ఠి. శ్వేతవస్తు లాభము.

కల్వ సూర్యనారాయణ

ఉస్మాన్ గంజ్ - హైదరాబాద్

ఫోన్ నెంబరు 42262

హైదరాబాదు, ఏప్రిల్ 1

| | | |
|---|---|---|
| మిపశాయలు | 300-00 | 310-00 |
| ఉల్లిరగడ్డ | 23-00 | 26-00 |
| చింతపండు | 120-00 | 170-00 |
| నువ్వులు | 150-00 | 160-00 |
| కుసుమలు | 103-00 | 110-00 |
| ఆముదాలు | 118-00 | 120-00 |
| వేరుశనగపప్పు | 135-00 | 149-00 |
| ధనియాలు | 25-00 | 26-00 |
| ఎల్లిపాయలు | 90-00 | 140-00 |
| పసుపుగోళ | 110-00 | 28-00 |
| పసుపుకాడి | 110-00 | 124-00 |
| ఉలవలు | 64-00 | 66-00 |
| బెల్లము | 43-00 | 50-00 |
| తయిదలు | 68-00 | 69-00 |
| కందులు తెల | 82-00 | 87-00 |
| కందులు ఎర | 75-00 | 76-00 |
| పెసళ్ళు | 92-00 | 94-00 |
| మినుములు | 82-00 | 84-00 |
| శనగలు | 17-00 | 19-00 |
| పత్తిగింజలు | 72-00 | 75-00 |
| మినుప పప్పు | 103-00 | 105-00 |
| పెసర పప్పు | 124-00 | 128-00 |
| కందిపప్పు పెర | 100-00 | 111-00 |
| కందిపప్పు చిన | 95-00 | 98-00 |
| శనగపప్పు | 92-00 | 98-00 |
| బియ్యం గోధుమలు | 120-00 | 134-00 |
| శనగపిండి | 126-00 | 140-00 |
| ఎర్రపిండి | 110-00 | 126-00 |


8వ సంయుక్త వారం

అన్నపూర్ణా వారి

దీపక్ హైదరాబాద్ * అజంతా సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-00, 5-45, 9-3

మరియు శ్రీనివాస - వరంగల్



నేటి రాత్రి — నేటి రాత్రి

యన్. వి. టి. వారి

సీతారామ కళ్యాణం

(తెలుగు)



తా: యన్. టి. రామారావు, బి. సరోజాదేవి, గుమ్మడి, నాగయ్య, కాంతారావు, కాంచన.

నిర్మాత: యన్. త్రివిక్రమరావు

మనోహర్ సికింద్రాబాద్

ఆటలు: 2-00, 5-45, 9-15

-ఈస్టుఇండియా రిలీజ్



9వ సంయుక్త వారం

ప్రజాభిప్రాయము:

అన్ని చిత్రాలకంటే మిన్నమైన మేటిచిత్రం. కావ్యమైన సంగీతంతో నిండిన అత్యుత్తమ గాథా చిత్రం.

కల్పనా లోకర్స్ "కాజల్"

(ఈస్టుమన్ కలర్)

తా: రాజకుమార్, మీనాకుమారి, ధర్మేంద్ర, పద్మిని, కైలేష్‌కుమార్, దుర్గాఖోటె, జాగిర్దార్, శివారి, ముంతాజ్, హెలెన్ మరియు మహమూద్.

నిర్మాత: పన్నాలాల్ మహేశ్వరి — దర్శకత్వం: రామ్ మహేశ్వరి

సంగీతం: రవి — పాటలు: సాహిర్

లిబర్టీ-హైదరాబాద్ — ప్రకాశ్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

నటరాజ్-సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-15, 9-30

—హేమ ఫిలిమ్ ఎక్స్ఛేంజి (బెంగుళూరు) ధవళలక్ష్మి పిక్చర్స్ ద్వారా రిలీజ్



నేటిరాత్రి — నేటిరాత్రి

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ జమీందార్

తా: నాగేశ్వరరావు, కృష్ణకు, కె. గుమ్మడి, రేలంగి

దర్శకత్వం: వి. మధుసూధనరావు — నిర్మాత: టి. కృష్ణమూర్తి

రాహత్ మహల్ - ముషీరాబాద్

నేడు 3 ఆటలు: 2-30, 6-30, 9-30 గం॥



నేటి రాత్రి — నేటి రాత్రి

జి. వి. ఫిల్మ్స్: మేరెసనమ్

(ఈస్టుమన్ కలర్)

తా: విశ్వజిత్, ఆషాపరేఖ్, ప్రాణ్, ముంతాజ్, రాజేంద్రనాథ్.

సుభాష్ ముషీరాబాద్ — షీష్‌మహల్ అమీర్‌పేట్

నేడు 4 ఆటలు: 11-30, 3-30, 6-30, 9-30

Notice for Appearance of Defendant

In the Court of Chief Judge, City Small Causes Court, at Hyderabad

S. C. No. 634 of 1965

Between:

Firm Kedarnath Jagdish Prasad ... Plaintiff

And

Tumalpalli Veeriah ... Defendant

Claim for: Recovery of Total Rs. 641/-

To,

Tumalpalli Veeriah S/o Pedda Subbiah, caste Lingayet age 35 years, occupation Bussiness R/o village Kotapalli, Taluqa Vailpad Dist Chittor, A.P.

Whereas in the above mentioned suit summons were issued several times by the Court. But you avoided the said summons to be served upon you. Hence you are hereby informed that the above said suit has been posted in the above said Court for your appearance and disposal on 12th April 1966 at 11 a. m. If you fail to be present in person or through an Advocate duly authorised, the suit will be heard and decided exparte.

By order of the Court

*Qazi Mohd. Muneeruddin,*

ADVOCATE,

D/- 31-3-1966 Hari Bowli, Hyderabad-AP


నేటి రాత్రి నేటి రాత్రి

స్వాతంత్ర్య పాధనలో భారతీయ భారత్మకమైన దేశభక్తిమాన కథావస్తువు.

మనోజ్ కుమార్ సమర్పించు: "షహీద్"

మనోజ్ కుమార్ కి అంకితమైన "షహీద్"

దర్శకత్వం: ఎస్. రామ్ శర్మ — సంగీతం: ప్రేమ్ ధావన్

రాయల్ - హైదరాబాద్ అంజలి - సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30

ఆటల సమయాలలో అడ్వాన్సు బుకింగ్

మరియు తీరందాజ్ — గుల్బర్గా

-శ్రీ సనీశ్వర్ పిక్చర్స్ రిలీజ్



8-4-66 శుక్రవారం 11-00 గంటలకు మార్నింగ్ షోతో గొప్ప ప్రారంభం

శృంగార శోభి విలాసంతో జీవితానుభూతితో మహోజ్జ్వల స్థాయిని అందుకొని గురుకృపా కటాక్షంతో చరితార్థుడైన మహారాజు గాథ

శ్రీదేవి ప్రొడక్షన్స్:

పరమానందయ్య శిష్యులు

దర్శకత్వం: సి. పుల్లయ్య — సంగీతం: ఘంటసాల — నిర్మాత: కోట సుబ్బారావు

తారా: యన్. టి. రామారావు, పద్మశ్రీ వి. నాగయ్య, కె. ఆర్. విజయ, యల్. విజయలక్ష్మి, ఛాయాదేవి, ముక్కామల, పద్మనాభం, శోభన్ బాబు, రాజ్ బాబు, అల్లు రామలింగయ్య.

సాగర్ (హైదరాబాద్) కమల్ (హైదరాబాద్) అంజలి (సికింద్రాబాద్)

8 శుక్రవారం నుండి 10 వ తేదీ ఆదివారంవరకు రోజు 4 ఆటలు:

ఉ॥ 11-00, 2-30, 6-00, 9-30

మరియు లక్ష్మీటాకీస్ - (వరంగల్)

— పూర్ణా పిక్చర్స్ రిలీజ్


# తుంగభద్రా ఎగువ కాలువ పథకం

## రెండవదశ కార్యక్రమాలకు సాంకేతిక ఆమోదము లభ్యం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 2

తుంగభద్రా ఎగువ కాలువ పథకము ద్వితీయ దశా కార్యక్రమాలకు అవసరాలకు సాంకేతిక పరమైన ఆమోదం లభించింది. వాటి నిర్వహణ ఖర్చు దాదాపు రు. 891 లక్షల 36 వేలు అవుతుందని అంచనా. మైసూర్ రాష్ట్రంలో బళ్ళారి జిల్లాకూ, ఆంధ్రప్రదేశ్ లో అనంతపురము, కడప జిల్లాలకూ ఈ ప్రాజెక్టువల్ల ప్రయోజనాలు చేకూరుతాయి.

ఈ పథకం ప్రధాన పథకం దశా కార్యక్రమాలు పూర్తి కావడముతో ఆంధ్రప్రదేశ్ లో 1,19,100 ఎకరాల విస్తీర్ణంగల భూములకూ, మైసూరు రాష్ట్రంలో 88 వేల ఎకరాల విస్తీర్ణపు భూములకూ అదనముగా నీటి సౌకర్యాలు లభిస్తాయని అంచనా. రెండవ దశ పథకం తలపెట్టిన కార్యక్రమాలు కూడా పూర్తి కావడంతో ఆంధ్రప్రదేశ్ లో అదనముగా 1,82,400 ఎకరాలకూ, మైసూర్ లో 88,610 ఎకరాలకూ అదనముగా నీటి సౌకర్యాలు కల్గుతాయి.

నీటి సౌకర్యాల విస్తృత వ్యవహారాల కేంద్ర మంత్రిత్వశాఖ పార్లమెంటు సభ్యుల ఇష్టాగోష్ఠి సంఘ దింపుల సంఘం సమావేశంలో పై విషయాలు వెల్లడయ్యాయి. ఈ సమావేశం నిన్న ఇక్కడ జరిగింది.

మహారాష్ట్రలో ఎగువ గోదావరి-కరంజ్వాన్ ప్రాజెక్టును తరితంగా అమలు జరపవలసి కోరారు సభ్యులు కోరారు. ఇందుకు సంబంధించిన ప్రాజెక్టు నివేదికను రాష్ట్రప్రభుత్వం రూపొందిస్తోందనీ, ఒకవారంరోజుల్లో కేంద్ర మంత్రిత్వశాఖకు పంపగలమని వారు వివరించారని యీ మంత్రిత్వశాఖలో సహాయమంత్రి, డాక్టర్ కె.ఎల్ రావు తెలియజేశారు. ఈ ప్రాజెక్టును త్వరితంగా పూర్తి చేసేందుకు తన మంత్రిత్వశాఖ తగు చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.

కృష్ణా, గోదావరినది జలాల పంపిణీల గురించి కొందరు సభ్యులు ఆందోళన వ్యక్తం చేస్తూ, యీ విషయాన్ని గురించి కేంద్రమంత్రి వర్గంలో పరిశీలించి ఆయా రాష్ట్రాలలో వివిధ వెలలో సమావేశాలు ఏర్పాటుచేస్తారని డాక్టర్ కె ఎల్ రావు అన్నారు.

## సోవియటు బ్లూ బెల్టు రక్షణ వ్యవస్థ

నిర్మించినట్లు రక్షణమంత్రి ప్రకటన

మాస్కో, ఏప్రిల్ 2

సోవియటు యూనియన్ బ్లూ బెల్టు రక్షణ వ్యవస్థను నిర్మించినట్లు రక్షణమంత్రి మార్షల్ మాలినోవ్స్కీ పార్టీ కాంగ్రెస్ లో నివేదికలో తెలిపారు.

అణుశీర్షక క్షిపణులు కొన్ని ఉమధ్య భూగోళాన్ని చుట్టి వచ్చినట్లు వెల్లడయింది.

ఈ విషయాన్నే రష్యా పరోక్షంగా "బ్లూ బెల్టు" అని వర్ణించడమేనని భావించబడుతున్నది.

దృఢ పాత్రికాలలో కూడా సోవియటు అంతరిక్షయానాలు పరిశీలిస్తున్నట్లు రక్షణమంత్రి తెలిపారు.

## "సుమతి"

చిట్టిరెల్లాయిలూ,

చిన్నితమ్ముళ్ళూ!

మనతెలుగుభాష చాలా అందమైనది, మధురమైనది అని విదేశస్తులు కూడా ఎంతో మెచ్చుకున్నారు. ఎవరి భాష వాళ్ళకు అందంగా, తియ్యగానే ఉంటుంది. ఎందుకంటే ఉచ్చారణలో సులువు అనేక అర్థాలూ వాటిలో రుచీ, సంగీతం, ఎన్నో వాళ్ళకు అలవాటులో ఉంటాయి. వాళ్ళభాషకు ఎంత చరిత్ర ఉందో, అదెంతలేలుగా ఉంటుందో వాళ్ళరచయితలు ఎంతెంత గొప్పవాళ్ళో, ఏయేవిషయాల్లో ఎంత కృషిజరిగిందో, వాళ్ళసాహిత్యం సంగీతముతో ఎంతగా కలిసి ఉంటుందో-అదంతా వాళ్ళకే బాగా తెలిసిఉంటుంది. అయితే, ఇతరభాషల వాళ్లు కూడా-అందులోనూ, సాహిత్య సంగీతాలలో వాగ్గేయకారతతో, బాగా వృద్ధిపొందిన పాశ్చాత్యదేశాలవాళ్ళే మన భాషను మెచ్చుకున్నారంటే మనభాష ఎంత తియ్యగా ఉంటుందో, అంద మైనదో మనం ఊహించుకోవచ్చు. పడమర దేశాలవాళ్లు తమ భాష లన్నిటిలోకి ఇటలీదేశస్తులు మాట్లాడుకునే ఇటాలియన్ భాషను చాలా అందమైన భాషగా మెచ్చుకుంటూఉంటారు మన తెలుగును దానితో పోల్చి మెచ్చుకున్నారు వాళ్ళు. చూశారా! ఎవరి పిల్లలను వాళ్ళు ప్రేమిస్తారుకదూ, ఎవరి పిల్లలు వాళ్ళకుముద్దు అయినా, చాలా అందంగా ఆరోగ్యముగా చురుకుగా ఉండే ఇతరపిల్లలనుకూడా అందరూ ప్రేమిస్తారు అందుకే "తన ముద్దులిడ్డ అనముద్దు-లిడ్డ" అని అంటూఉంటారు

మనభాషలో ఉన్న తియ్యదనాన్ని మనంబాగా రుచిచూడాలంటే తెలుగులో ఉన్న అనేకపుస్తకాలనూ బాగా చదివి, అర్థంచేసుకుని ఆనందించ గలగాలి. అయితే అన్నిరకాల పుస్తకాలనూ చిన్నపిల్లలు చదవలేరు. చిన్నతనంలో చదువవలసిన పుస్తకాలన్నిటినీ చదివి తీరవలసినదే. అలాచదివితే, అనేకనీతులు ఎంతోజ్ఞానం, ఎంతోభాష ఎంతో ఆలోచనాశక్తి, జ్ఞాపకశక్తి మొదలైన లాభాలు చేకూరుతాయి. స్పష్టమైన ఉచ్చారణ, పలుకుబడిలో సౌలభ్యం, వేగం, అవధానం చేయటంలో గలగటం కూడా బాగుంటాయి అవి వస్తాయి.

మన పెద్దవాళ్ళు పూర్వం అందుకే, చిన్నపిల్లలకు ఎన్నో పద్యాలు, శతకాలు నోటికి వచ్చేట్టు చెప్పి, ఒప్పచెప్పించుకొనేవాళ్ళు ఎన్నో శతకాలు ఉన్నాయి. శతకం అంటే నూరు పద్యాలు. ఆ నూరు పద్యాలూ చివర ఒకే మకుటాన్ని కలిగి ఉంటాయి. దాశరథీశతకంలోని పద్యాలకు "దాశరథీ కరుణాపయోనిధీ" అని చివర వుంటుంది. అలాగే సుమతీ శతకానికి "సుమతీ" అనివుంటుంది చివర వేమన శతకానికి "విశ్వదాభిరామ వినురవేమ" అని వుంటుంది. ఇలాగే కృష్ణ, వర సింహ, శ్రీశైలమల్లీశ్వర, రామలింగేశ్వర మొదలైన ఎన్నో శతకాలు ఉన్నాయి. చాలా శతకాలు నీతిని చెప్తుతాయి. లోకరీతిని తెలియ చెప్తాయి. భక్తి కలిగేలా చేస్తాయి కొన్ని శతకాలు చిన్నపిల్లలకూ విద్యార్థులకూ చాలా మేలు చేస్తాయి. కొన్ని స్త్రీలకు కావలసిన నీతిని బోధ చేస్తాయి. కొన్ని అందరికీ పనికివచ్చేలా, భక్తినీ, వేదాంతాన్నీ, నీతిని, లోకరీతినీ తెలుపుతాయి.

ఇలాంటి శతకాలు వెనుకటి రోజులలో పిల్లలచేత కంఠస్థం చేయించే వాళ్ళు అందువల్ల ఎంతో మేలు జరిగేది. ఇప్పుడూ గ్రామాలలో పిల్లల విషయములో శ్రద్ధ తీసుకొనే కలిదండ్రులు ఎన్నో శతకాలను కంఠస్థము చేయిస్తూనే ఉన్నారు. ముఖ్యముగా సుమతీ శతకం పిల్లలకు అవసరము అనలు "సుమతీ" అంటేనే "మంచిబుద్ధి గలవాడా!" అని అర్థం-

మచ్చుకు - వేమన శతకములో ఒక ముక్క -

"బుద్ధి చెప్పువాడు గుద్దిన నేమయా? విశ్వదాభిరామ వినురవేమ!" — ఎలా ఉంది?

శ్రీదాశరథి రాముడి మీద వ్రాసిన దాశరథీశతకంలో కొన్ని పద్యాలైనా మీకు పద్యా?

మీరు తప్పకుండా కొన్ని శతకాలు నోటికి వచ్చేలా చదవండి!- ఎందుకంటే మన భాషలో ఉండే అందము, తియ్యదనం, గొప్పతనం శతకాల్లో కూడా కనిపిస్తాయి-

--- "అన్నయ్య"

---

నగరంలో ఏప్రిల్ 5 న హనుమాన్ జయంతి

హైదరాబాద్, ఏప్రిల్ 2

ఏప్రిల్ 5 న మల్లాపూర్ బజారులోని బడిపాడివద్దనున్న హనుమాను దేవాలయంలో హనుమాను జయంతి ఉత్సవాలు జరుగగలవు.


నేటి రాత్రి నేటి రాత్రి

సంగీతం: మదన్ మోహన్

లిరిక్స్: రాజేంద్రకిషన్

బ్రైట్ ఫిల్మ్స్:

లడ్డా లడ్డి

తారా: కిషోర్ కుమార్, నుమ్ తాజ్, ఐ.ఎస్. జోహార్, రాజ్ మెహ్రా, టున్ టున్, లీలామిశ్రా, భగవాన్, లక్ష్మీఛాయ.

దిల్ షాద్ హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: మా॥ 12-30, 3-30, 6-30, 9-30

సికింద్రాబాదు ప్రేక్షకులకు

పూర్వపు ఒప్పందం ప్రకారం సికింద్రాబాద్ మినర్వాలో ఈ చిత్రం 7-4-66 వరకే ప్రదర్శించబడును.

మరియు మార్కండేయ-వరంగల్

—ఫిల్మ్స్ అండ్ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్



8-4-66 శుక్రవారం మ॥ 12-30 కు గొప్ప విడుదల

ఫెడ్ మూవీస్:

లాగీ నహీ ఛూటే రామ్

(భోజ్ పురీలో)

నిర్మాత: తివారి — దర్శకత్వం: కుందన్ కుమార్ — సంగీతం: చిత్రగుప్త

తారా: కుమ్ కుమ్, నజీర్ హుసేన్, తివారి, అన్వర్ హుసేన్.

అశోక్ - హైదరాబాద్

ఏప్రిల్ 8, 9, 10 తేదీలు 4 ఆటలు:

మా॥ 12-30 3-30, 6-30, 9-30

— మోడరన్ ఆర్టు అండ్ సినీ సెంటర్ రిలీజ్


Edited printed and published by B. Marothama Reddy M. A. for the Golkonda publications, Ltd At Golkonda printing press Hyderabad (A.P.).


ఉత్తమ హాస్యంతో విషాదాన్ని చేర్చిన చిత్రం.

గోల్డ్ ఫిల్మ్స్: *దిల్లగి*

దర్శకత్వం: ఎస్. పెనర్జి — సంగీతం: లక్ష్మీకాంత్ ప్యారేలాల్

లిరిక్స్: మజ్రూహ్

తారా: మాలాసిన్హా, సంజీవ్, నజీమ, విజయకుమార్, జానీవాకర్.

ప్యాలెస్ హైదరాబాద్ — ప్యారడైజ్ సికింద్రాబాద్

నేడు 4 ఆటలు: 12-15, 3-15, 6-30, 9-30

ఉ॥ 11-0 కండి 12-0 గం. వరకు మరియు ఆటల సమయములలో అడ్వాన్స్ బుకింగ్.

మరియు మోహన్ కొరంగాబాద్ — రఘువీర్ చిత్రమందిర్ పర్భని — విజయటాకీస్ లాతూర్

--శ్రీ కాలాతీ పిక్చర్స్ రిలీజ్



8-4-66 శుక్రవారం గొప్ప విడుదల

శక్తి ప్రపత్తి చక్కని మార్గం చూపిన మొట్టమొదటి చక్రవర్తి

రాజ్ రూప్ ప్రొడక్షన్స్:

మహారాజ విక్రమ్

తారా: మహిపాల్, అనిశాగువా, బి. ఎమ్. వ్యాస్, జేలలోస్, మోహన్, టున్ టున్, మధుమతి, లక్ష్మీఛాయ

దర్శకత్వం, సంగీతం: ఎస్. ఎన్. త్రిపాఠి.

కృష్ణా - హైదరాబాద్ మనోహర్ సికింద్రాబాద్

షీష్ మహల్ అమీర్ పేట — సుభాష్ ముషీరాబాద్

-మహేశ్వరి పిక్చర్స్ రిలీజ్



8-4-66 శుక్రవారం ఉ॥ 11-00 గంటలకు గొప్ప విడుదల

సిద్ధంగా వుండండి

చలనచిత్ర రంగంలో ప్రఖ్యాతిగాంచిన అందాలరాణి: వైజయంతిమాల

నటనా వైపుణ్యాన్ని చూపిన రాజేంద్రకుమార్

శ్రవణపేయమైన సంగీత బాణీల కూర్చిన శంకర్-జైకిషన్లకు స్వాగతమిచ్చుటకు

వీనస్ పిక్చర్స్: (మద్రాసు)

* సూరజ్ *

(టెక్నికలర్)

తారా: వైజయంతిమాల, రాజేంద్రకుమార్, అజిత్, ముంతాజ్, జానీవాకర్, జాగిర్దార్, లలితాపవార్, దేవిద్, ఆగ.

నిర్మాత: ఎస్. కృష్ణమూర్తి — దర్శకత్వం: టి. ప్రకాశరావు — సంగీతం: శంకర్ - జైకిషన్

జమ్ఖుడ్ మహల్ (ఏర్ కండిషన్డు), హైదరాబాద్ — మినర్వా సికింద్రాబాద్

ప్రతిరోజు 4 ఆటలు: 11-00, 2-30, 6-00, 9-30

సికింద్రాబాద్ లైన్స్ క్లబ్ సర్వీసుల సహాయార్థం "సూరజ్" దాతృత్వపు ప్రదర్శనం సమర్పించబడుచున్నది. జమ్ఖుడ్ మహల్ లో 7-4-66 గురువారం రాత్రి 9-30 గంటలకు. రేట్లు రు. 7/- 5/- 3/-

మినర్వాలో మాత్రమే ఆటల వేళలలో అడ్వాన్సుగా మీ సీట్లు రిజర్వు చేసుకోండి

అశోక్ దేశాయ్ అండ్ కంపెనీ, 148, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ రిలీజ్